

# జై భీమ్

సమస్యలపై సమరంగా

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 7 సంచిక : 287 శనివారం 19- 09 - 2026 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగుళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







- ▶▶ కోకాపేటలో పాగా వేశారు.
- ▶▶ వేలం పేరున వేల కోట్ల భూమిని కొట్టేశారు.
- ▶▶ ప్రభుత్వాల సహకారాన్ని అడ్డం పెట్టుకొని అందినంత దోచుకున్నారు.
- ▶▶ మై హోమ్ పై పోరాటం చేసిన రేవంత్ ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉంటున్నారు.
- ▶▶ కాంగ్రెస్ ప్రభుత్వం మై హోమ్ అక్రమస్తులను ఎందుకు ఉపేక్షిస్తుంది.
- ▶▶ ఆంధ్రావాల్ల సహకారంతో అక్రమస్తుల పెత్తనం ఇంకెంతకాలం.
- ▶▶ సిబిఐ, ఈడి విచారణ దాడులను సునాయాసంగా ఎదుర్కొంటున్నారు.
- ▶▶ అధికార పార్టీతో సంబంధాలు కలుపుకుంటే అక్రమాసులకు డోకా లేదు.
- ▶▶ లక్షల కోట్ల రూపాయలు ఎలా సంపాదించగలిగారు.
- ▶▶ మై హోమ్ సంస్థల ఆస్తులపై విచారణ జరిపే సత్తా ప్రభుత్వానికి ఉందా.?
- ▶▶ డాక్టర్ బరిగెల శివ.



# మైహోమ్ 'భూ'మఫియా

## మై హోమ్ రామేశ్వరరావు ఆస్తులపై సమగ్ర విచారణ చేపట్టాలి.



హైదరాబాద్ జై భీమ్ డెస్క్:- అక్రమాస్తుదారులకు అండగా నిలవడంలో ప్రభుత్వాలు తమ వంతు కృషి చేస్తున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ ప్రాం తాన్ని దశాబ్ద కాలం పాటు శాసిస్తూ లక్షల కోట్ల ఆస్తులకు ఉరకలెత్తిన బడా వ్యాపారస్తులలో మైహోమ్ సంస్థల అధినేత మై హోమ్ జూపల్లి రామేశ్వరరావు ఆస్తులపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.భూములు కబ్జాలు చేయడానికి వ్యాపారాలు చేయడానికి అక్రమంగా ఆస్తులు సంపాదించుకోవ డానికి ప్రభుత్వాలతో సన్నిహిత సంబంధాలు పెంచు కోని దేశవ్యాప్తంగా తెలంగాణ ప్రాం తాన్ని సురక్షిత వలయంగా భావిస్తున్న పారిశ్రామిక వేత్తలు అందరూ తెలంగాణ ప్రాంతాన్ని ఎంచుకొని వ్యాపారాలు చేస్తున్నా రని మండిపడ్డారు.దేశానికి రెండవ రాజధాని గా అద్భుతమైన పేరుగాంచిన హైదరా బాదును అన్ని విధాల ఉపయోగించుకోవడానికి వ్యాపారవేత్తలు సరైన మార్గాలను ఎంచుకొని హైదరాబాద్ ప్రాంతంలో పెద్ద ఎత్తున వ్యాపారాలు చేస్తున్నారని అందులో భాగంగానే మై హోమ్ రామేశ్వరరావు 10 సంవత్సరాల కాలంలో లక్షల కోట్ల రూపాయలకు ఆస్తిపరుడుగా చలామణి అవుతున్నాడని గుర్తు చేశారు.గతంలో మై హోమ్ సంస్థలపై సిబిఐ, దాడులు ఈడీ దాడులు జరిగినప్పటికీ ఎలాంటి కేసులు నమోదు చేసినట్టు ఎలాంటి ఆస్తులు జప్తు చేసినట్లు బహిరంగంగా ప్రకటించబడలేదని వాటితో పాటు విచారణ సంస్థలు నిష్పక్షపాతమైన ధోరణిలో మై హోమ్ ఆస్తులపై విచారణ చేపట్టలేదు అనేది హైదరాబాద్ ప్రాంత ప్రజలు బలంగా నమ్మారన్నారు.ఉన్నపాటుగా తెలంగాణ రాష్ట్రంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్‌గా పేరుగాంచడమే కాకుండా దేశవ్యాప్తంగా పలు వ్యాపార సంస్థలతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని సంపన్న స్థానాన్ని ఆస్వాదిస్తున్నాడని తెలిపారు.

కేవలం తెలంగాణ ప్రాంతంలో కోకాపేట భూములను రాయదుర్గం భూ ములను వేలం రూ పంలో కొంత బాగాన్ని కొనుగోలు రూపంలో మరికొంత భూమిని తన ఆధీనంలోకి తీసుకొని బడా భవనాలు నిర్మించుకోగా అప్పట్లో అట్టి భూములపై కోర్టులలో కేసులు నమోదయ్యాయని రెవెన్యూ అధికారులు రికార్డులను మార్చి మై హోమ్ సంస్థకు సహకరించిన విదానాలాలపై విచారణ జరగలేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక మై హోమ్ సంస్థ ఆస్తులపై సమగ్ర విచారణ చేపడతామని ప్రభుత్వం ఏర్పడక ముందు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున హెచ్చరించి ధర్నాల నిర్వహించారని ప్రభుత్వం ఏర్పడి ఇంచుమించు మూడు సంవత్సరాలు గడుస్తున్నా మై హోమ్ ఆస్తుల వైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.పైగా అసెంబ్లీలో జరుగుతున్న చర్చల ఆధారంగా ప్రతిపక్ష నేతల ఆస్తులను వాళ్ళ వివరాలను అసెంబ్లీ సాక్షిగా బహిర్గతం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యుల ఆస్తులను తన ఆస్తులను ఎందుకు రహస్యంగా ఉంచు తున్నారు అంటూ సూటిగా అడిగారు.కేవలం ఒక మై హోమ్ రామేశ్వరరావు ఆస్తులే తరిగిపోలేనంతగా పెరిగిపోతుండగా జూపల్లి రామేశ్వరరావు సాదరణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారని తెలుపుకుంటూ మహా సిమెంట్స్ అధినేతగా రెండు ప్రముఖ చానల్స్ టీవీ9, ఎన్టీవీ లాంటి బడా ఎలక్ట్రానిక్స్ మీడియాలో పెట్టుబడులు పెట్టుకొని సంపూర్ణ హక్కులు కలిగి ఉండడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా స్థిరాస్తుల సంపన్నులలో ఒకడుగా వెలు గొందుతున్నాడని అన్నారు. 50వేల రూపాయలతో సాదారణ రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించిన జూపల్లి రామేశ్వరరావు చెప్పుకోలేనన్ని ఆస్తులు సంపాదించడం వెనకాల ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టాడని అభియోగాలు పుష్కలంగా ఉన్నాయి అన్నారు.

వాటికి తోడు సాధారణ వ్యక్తులకు కట్టబెట్టి నట్లుగా వేలం రూపంలో విలువైన భూములను తన సొంతం చేసుకొని మరింత సంపన్నమైన వ్యాపారా లను చేసినట్లుగా తన ఆస్తుల వివరాలు తెలియ జేస్తున్నాయన్నారు.మరోవైపు బీఆర్ఎస్ నేత హరీష్ రావు వ్యాపారస్తుల ఆస్తులు మాత్రమే కాకుం డా ప్రభుత్వ ప్రజాప్రతినిధుల ఆస్తులు బీఆర్ఎస్ నేతల ఆస్తులపై సమగ్ర విచారణకు ఆదేశిస్తే తమె ప్పుడు సిద్ధంగానే ఉంటామంటూ తెలపడాన్ని అధి కార పార్టీ ఏ విధంగా స్వీకరిస్తుందో వేచిచూడాలన్నారు. మరోవైపు సోషల్ మీడియాలో సీఎం రేవం త్ రెడ్డి తన కుటుంబ సభ్యుల ఆస్తులపై లెక్కలే నంతగా ట్రోల్స్ జరుగుతున్నాయని ఒక వైపు సీఎం అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష నేతల ఆస్తులను బయటపె డుతుంటే సోషల్ మీడియా సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన మంత్రులు ప్రజాప్రతినిధులు నాయ కుల ఆస్తులను తెలంగాణ ప్రజలకే కాకుండా ఇతర రాష్ట్రాల ప్రజలకు తెలియజేస్తున్నాయని అలాంటప్పుడు తెలంగాణ రాష్ట్రంలో జూపల్లి రామేశ్వరరావు లాంటి వ్యాపార వేత్తలకు స్థిరాస్తుల విషయంలో ఉపశమనం ఎందుకు లభిస్తుందంటూ సూటిగా నిలదీశారు.అతి తక్కువ కాలంలో వేలకోట్ల ఆస్తులు సంపాదించిన వ్యాపారవేత్తల ఆస్తులపై, ప్రభుత్వ అధికారుల ఆస్తులపై, రాజకీయ నాయకుల ఆస్తులపై, సమగ్ర విచారణ చేపట్టి అక్రమాస్తులు సంపాదించుకున్న ఆస్తిదారుల నుండి ఆదాయానికి మించిన ఆస్తులను అధికారికంగా ప్రభుత్వ ఆధీనంలోనికి తీసుకొని పేద ప్రజల సంక్షేమానికి వినియో గించాలని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన పరిపాలన నిర్వహిస్తున్నామంటూ తెలుపగలిగినట్లయితే కేవలం హైదరాబాద్ ప్రాం తంలోనే కొన్ని లక్షల కోట్ల అక్రమ ఆస్తిదారులు బయటపడగలరని బాహాటంగా చెప్పారు. హైదరాబాద్ భూముల కబ్జాలపై ప్రభుత్వ చర్యలు ఏ విధంగా ఉండబోతాయంటూ ప్రజలకు జవాబు చెప్పా ల్సిన బాధ్యత ప్రభుత్వాన్నిదేనంటూ గుర్తు చేశారు.

### హైదరాబాద్ భూకబ్జాలపై సంక్షిప్త వివరణ.

### హైదరాబాద్ భూముల గుట్టు ఎప్పుడు విప్పుతారు?.

మై హోమ్ రామేశ్వర్ రావు నుంచి రాజకీయ నేతల వరకు... ఆరోపణలకు ఆధారాలతో సమా ధానం చెప్పాల్సిందే!

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో వేల కోట్ల రూపాయల విలువైన భూములు, భారీ ప్రాజెక్టులు, ప్రభుత్వ భూముల కేటాయింపులపై సంవత్సరాలుగా రాజకీయ ఆరోపణ లు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా మై హోమ్ గ్రూప్ అధినేత జె. రామేశ్వర్ రావుకు సంబంధించిన భూములు, వ్యాపార లావాదేవీలపై గతంలో రాజకీయ నాయకులు పలు ఆరోపణలు చేశారు. అయితే ఆ ఆరోపణల్లో వాస్తవం ఎంత? రాజకీయ ఆరోపణ ఎంత? అన్నది అధికారిక రికార్డులతో ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

కోకాపేట భూముల ఈ-వేలం సమయంలో కూడా మై హోమ్ సంస్థకు సంబంధించిన కంపెనీ లు భూ ములు పొందడంపై అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశారు. 17.684 ఎక రాల భూమి మై హోమ్‌కు సంబంధిం చిన సంస్థలు పొందాయని ఆయన అప్పట్లో పేర్కొన్నారు. ఈ ఆరోపణలు రాజకీయ వాదనలుగా నమోదయ్యాయి; వాటిని తుది వాస్తవాలుగా చూడాలంటే సంబంధిత..

మిగతా 3లో



## మిల్లర్లపై అనవసర భారం మోపే ఉద్దేశం లేదు

హైదరాబాద్, సెప్టెంబర్ 18, (జై భీమ్ న్యూస్)

తెలంగాణలో రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలకంగా ముందడుగు వేసింది. అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మిల్లర్ల ప్రతినిధులతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సానుకూల వాతావరణంలో జరిగిన చర్చల్లో మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, పెనాల్టీలు, టెండర్ ధరలు, స్టాక్ వ్యత్యాసాలు, పెండింగ్ సరఫరాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. మిల్లర్లను ప్రభుత్వం ప్రత్యర్థులుగా కాకుండా భాగస్వాములుగా చూస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల ప్రయోజనాలు.. ప్రజాధనం పరిరక్షణతో పాటు మిల్లింగ్ రంగం స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకుని పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. మిల్లర్లపై అనవసర భారం మోపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు. మిల్లర్లు సమర్పించిన వినతులను సానుకూలంగా పరిశీలించి సాధ్యమైన పరిష్కారాలను చూపుతామని మంత్రి.. మిగతా 4లో..

### దానంకు కాంగ్రెస్ టికెట్ ఇస్తే.. ఖైరతాబాద్‌లో..

## టికెట్ పంచాయితీ తప్పదా?

- విజయారెడ్డి--రోహిన్‌రెడ్డి సమీకరణాల మధ్య దానం దారి ఎటు?

హైదరాబాద్, (జై భీమ్ న్యూస్ )

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేయడంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారాయి. 2023 లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన దానం నాగేందర్.. అనంతరం కాంగ్రెస్‌లో చేరి 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. తాజాగా హైకోర్టు ఆయనను 2024 ఏప్రిల్ 23 నుంచి ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించింది.ఈ పరిణామాలతో ఖైరతాబాద్‌లో ఉపఎన్నికపై చర్చ మొదలైంది. మరోవైపు కాంగ్రెస్ దానం నాగేందర్‌కే మళ్లీ టికెట్ ఇస్తుందా? లేక స్థాని కంగా పార్టీ కోసం పనిచేస్తున్న నేతలకు అవకాశం కల్పి స్తుందా? అన్న ప్రశ్నలు కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయా ంశంగా మారాయి.2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన విజయారెడ్డికి నియోజకవర్గంలో ఉన్న రాజకీయ పరిచయాలు, గత ఎన్నికల అనుభవం, స్థానిక స్థాయిలో ఉన్న గ్రౌండ్ నెట్‌వర్క్ ఈసారి టికెట్ చర్చలో కీలక అంశాలుగా మారుతున్నాయి. 2023లో ఖైరతాబాద్‌లో దానం నాగేందర్ 67,368 ఓట్లు సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థి విజయారెడ్డికి 45,061 ఓట్లు వచ్చాయి.ఇదిలా ఉండగా కాంగ్రెస్‌లోని మరో ముఖ్యమైన రాజకీయ సమీకరణం కూడా చర్చకు వస్తోంది. రోహిన్‌రెడ్డి రాజకీయంగా కీలకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో, విజయారెడ్డి--రోహిన్‌రెడ్డి వర్గాల మధ్య సమీకరణాలు ఎలా ఉంటాయి? దానం నాగేందర్‌కు టికెట్ ఇస్తే స్థానిక నాయకత్వం ఎలా స్పందిస్తుంది? అన్నది ఆసక్తికరంగా మారింది.అయితే విజయారెడ్డి, రోహిన్‌రెడ్డి మధ్య టికెట్ లేదా పదవుల విషయంలో నిర్ధారిత అంతర్గత విభేదాలు ఉన్నాయని చెప్పేందుకు ప్రస్తుతం అధికారిక ఆధారాలు లేవు.



అందువల్ల ఈ అంశం రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చగా మాత్రమే చూడాల్సి ఉంటుంది.మరోవైపు దానం నాగేందర్ మాత్రం ఉపఎన్నిక వస్తే పోటీకి సిద్ధమని స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని, ఉపఎ న్నికలో పోటీ చేస్తానని ఆయన తాజాగా ప్రకటించారు.

### ఇప్పుడు అసలు ప్రశ్నలు ఇవే..

కాంగ్రెస్ అధిష్ఠానం దానం నాగేందర్‌కే మళ్లీ అవకాశం ఇస్తుందా? విజయారెడ్డి స్థానిక బలం టికెట్ రేసులో ఎంతవరకు ప్రభావం చూపుతుంది?రోహిన్‌రెడ్డి రాజకీయ సమీకరణాలు ఎటువైపు ఉంటాయి?దానం నాగేందర్‌కు టికెట్ ఇస్తే కాంగ్రెస్‌లోని ఇతర ఆశావహుల స్పందన ఎలా ఉంటుంది?ఖైరతాబాద్ ఉపఎన్నికపై ఎన్నికల సంఘం ప్రక్రియ, కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై అధికారిక నిర్ణయం రావాల్సి ఉంది. అప్పటి వరకు "దానం దారి ఎటు?" అనే ప్రశ్నకు సమాధానం కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయంపైనే ఆధారపడి ఉంది.

### తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

## నిరవధిక వాయిదా..!

హైదరాబాద్, సెప్టెంబర్ 18, (జై భీమ్ న్యూస్)



ఎనిమిది రోజుల పాటు వాడీవేడిగా సాగిన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. మొత్తం 51 గంటల 52 నిమిషాల పాటు కొనసాగిన సభలో ప్రశ్నలు, చర్చలు, సభ్యుల ప్రసంగాలు, ప్రభుత్వ ప్రకటనలు, బిల్లుల ఆమోదంతో కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మూడు ప్రభుత్వ తీర్మానాలకు సభ ఆమోదం తెలిపింది. అలాగే సభ ముందుకు వచ్చిన నాలుగు బిల్లులకూ ఆమోదం లభించింది.సెప్టెంబర్ 7న ప్రారం భమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజే అసెం బ్లీ ప్రధాన గేటు వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ హామీల అమలును నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల దుస్తులు, నినాదాలు ఉన్న నల్ల టీషర్టులతో అసెంబ్లీకి చేరుకున్నారు. వారిని పోలీసులు అసెంబ్లీ ప్రాంగణంలోకి వెళ్లకుండా అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది.సమావేశాల్లో నాలుగు స్వల్పకాలిక చర్చలు కూడా జరిగాయి. ఇక 119 మంది సభ్యులున్న తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తుతం పార్టీల బలాబలాల విషయానికి వస్తే.. కాంగ్రెస్‌కు 66 మంది, బీఆర్ఎస్‌కు 37 మంది, బీజేపీకి 8 మంది, ఎంఐఎంకు 7 మంది, సీపీఐకి ఒక సభ్యుడు ఉన్నారు.

# జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
శనివారం 19- 09- 2026
www.jaibheemtv.com





## ఖేలో ఇండియా గేమ్స్ విజయవంతం చేయాలి

- అధికారులను ఆదేశించిన సంజయ్ జాజు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18, (జై భీమ్ న్యూస్)**

సమన్వయంతో ఖేలో ఇండియా గేమ్స్ విజయవంతం చేయాలని అధికారులకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని మరో ఐదు నగరాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఆ నగరాలు.. హన్మకొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మంలో నిర్వహిస్తామని వివరించారు. 18 ఏళ్ల లోపు క్రీడాకారులతో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 27 క్రీడా విభాగాల్లో పోటీలు ఉంటాయని చెప్పారు. దాదాపు 6,050 మంది క్రీడాకారులు ఈ గేమ్స్‌లో పాల్గొంటారని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు. 14 వ్యక్తిగత క్రీడలు.. 6 టీమ్ ఈవెంట్లు ఉంటాయని వివరించారు. మరో 6 ఇతర క్రీడా విభాగాల్లో పోటీలు కూడా ఉంటాయని చెప్పారు. ఈ గేమ్స్ విజయవంతంగా నిర్వహించేందుకు 18 మందితో ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చైర్మన్, అలాగే క్రీడా శాఖ మంత్రి కో-చైర్మన్‌గా ఉంటారని తెలిపారు. ఇక 28 మంది ఉన్నతాధికారులతో ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. మరో18 ప్రత్యేక కమిటీల ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.

## దేశంలో ప్రజాస్వామ్యం దిగజారిపోతోంది



- లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

**పశ్చిమ బెంగాల్, సెప్టెంబర్ 18, (జై భీమ్ న్యూస్)**

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)పై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో వచ్చే నెల 6న జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ పేరు, పువ్వులు-గడ్డి గుర్తును ఈసీ తాత్కాలికంగా ఫ్రీజ్ చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. 'మొదట ఓట్లను చోరీ చేశారు. తర్వాత ప్రభుత్వాలను చోరీ చేశారు. ఇప్పుడు పార్టీని దొంగిలిస్తున్నారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. దేశంలో ప్రజాస్వామ్యం దిగజారిపోతోందనడానికి తాజా పరిణామాలు నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ముందుగా బీజేపీ, ఎన్నికల సంఘం చేతులు కలుపుతాయని, తర్వాత పార్టీల గుర్తులను తొలగిస్తారని ఆయన మండిపడ్డారు. గతంలో శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ విషయంలోనూ ఇలాగే జరిగిందన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును కాపాడాల్సిన రాజ్యాంగబద్ధ బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని, కానీ.. అందుకు విరుద్ధంగా ప్రజల తీర్పును మార్చే శక్తులకు ఈసీ సహకరిస్తోందని రాహుల్ విమర్శించారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని కోరుకునే ప్రతి పార్టీ, ప్రతి ఓటరు కోసం తాము పోరాడుతున్నామని పేర్కొన్నారు. కాగా.. గురువారం రాత్రి జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల్లో పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్, రెజినగర్ ఉప ఎన్నికల్లో టీఎంసీ పేరు, పువ్వులు-గడ్డి గుర్తును ఉపయోగించరాదని టీఎంసీని ఎన్నికల సంఘం ఆదేశించింది. మమతా బెనర్జీ వర్గం, బెంగాల్ ప్రతిపక్ష నేత రితబ్రత బెనర్జీ వర్గం రెండూ టీఎంసీ పేరుతోనే అభ్యర్థులను బరిలోకి దించాయి.

**ప్రధానికి జ్ఞానేశ్ కుమార్ బర్త్‌డే గిఫ్ట్..**

ఎన్నికల సంఘం విధించిన గడువు శుక్రవారం ఉదయం 11 గంటలకు ముగియడానికి ముందు మమతా బెనర్జీ వర్గం ప్రత్యామ్నాయ పార్టీ పేరు, గుర్తును సమర్పించింది. అయితే, ఎన్నికల సంఘం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుపై మమత వర్గం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతకుముందు గురువారం కాంగ్రెస్ కూడా ఈసీ చర్యను తీవ్రంగా వ్యతిరేకించింది. టీఎంసీ గుర్తును కాలరాయడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అర్ధరాత్రి పుట్టినరోజు కానుక సమర్పించారని విమర్శించింది.

## ప్రభుత్వ బడుల్లో..
# నాణ్యత లోపం..!

- ▶▶ పేద బిడ్డల యూనిఫామ్‌లపై సర్వత్రా ప్రశ్నలు!
- ▶▶ యూనిఫామ్ దుస్తుల నాణ్యతపై తల్లిదండ్రుల ఆందోళన
- ▶▶ బాలికల యూనిఫామ్ విషయంలో మరింత జాగ్రత్త అవసరం
- ▶▶ నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా? అధికారుల తీరుపై అనుమానాలు..
- ▶▶ ప్రభుత్వ కేటాయిస్తున్న నిధుల్లో కోతపడుతుందా.. పర్యవేక్షణ లోపం కొట్టచ్చినట్టు కనిపిస్తుంది
- ▶▶ టాయిలెట్లు, తాగునీరు లేక విద్యార్థుల అవస్థలు పడితున్నారు
- ▶▶ పుస్తకాలు, మధ్యాహ్న భోజనంలోనూ నాణ్యతపై దృష్టి పెట్టాలి
- ▶▶ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఎక్కడ?
- ▶▶ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించాలని తల్లిదండ్రుల డిమాండ్




**హైద్రాబాద్, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, సామాన్య కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్ దుస్తుల నాణ్యతపై తల్లి దండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. విద్యార్థులకు అందించే దుస్తులు నాణ్యమైన వస్త్రంతో, సరైన కొలతలతో, మన్నికగా, పిల్లలు ప్రతి రోజూ సౌకర్యవంతంగా ధరించే విధంగా ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో అందుతున్న యూనిఫామ్‌ల నాణ్యతపై ఫిర్యాదులు రావడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా బాలికలకు అందించే యూనిఫామ్ దుస్తుల విషయంలో మరింత జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు, విద్యావేత్తలు పేర్కొంటున్నారు. నాణ్యత లేని వస్త్రం, సరైన కొలతలు లేకపోవడం, కుట్టు నాణ్యత సరిగా లేకపోవడం, ఉతికిన తర్వాత దుస్తుల ఆకారం లేదా రంగు మారడం వంటి సమస్యలు ఉంటే విద్యార్థులు అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. పాఠశాలలో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నందున వారు ధరించే యూనిఫామ్ శరీరానికి అనుకూలంగా, మన్నికగా, సౌకర్యవంతంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు. ముఖ్యంగా బాలికల విషయంలో దుస్తుల నాణ్యతతో పాటు కొలతలు, సౌకర్యం, వ్యక్తిగత గౌరవం, భద్రత వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం కేటాయిస్తున్న నిధులు సరి పోతున్నాయా, నిధుల్లో ఏమైనా కోత పడిందా, లేక కొనుగోలు, సరఫరా ప్రక్రియలో నాణ్యతా నియంత్రణ లోపించిందా అనే ప్రశ్నలు కూడా తల్లిదండ్రుల నుంచి వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసే యూనిఫామ్ దుస్తులకు నిర్దిష్ట నాణ్యతా ప్రమాణాలు ఉండాలని, సరఫరాకు ముందు వస్త్ర నాణ్యత, రంగు, కుట్టు, కొలతలు, మన్నిక వంటి అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించాలని వారు కోరుతున్నారు. విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశామనే లెక్కలకే పరిమితం కాకుండా, అవి పిల్లలకు వాస్తవంగా ఉపయోగపడుతున్నాయా లేదా అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఒకే రకమైన లేదా పరిమిత సంఖ్యలో యూనిఫామ్ దుస్తులతో విద్యార్థులు ప్రతి రోజూ ఇబ్బందులు పడకుండా వారి అవసరాలకు అనుగుణంగా తగినన్ని దుస్తులు అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి అంటే కేవలం యూనిఫామ్‌లు, పుస్తకాలు పంపిణీ చేయడం మాత్రమే కాదని, పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభు త్వంపై ఉందని విద్యావేత్తలు చెబుతున్నారు. రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులు, ఫర్నిచర్, విద్యుత్, తాగు నీరు, టాయిలెట్లు, పారిశుద్ధ్య సదుపాయాలు వంటి అంశాలపై సమస్యలు ఉన్నాయనే ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో వాటిపై అదికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ముఖ్యంగా బాలికలు, మహిళా ఉపాధ్యాయులు ఉపయోగించే టాయిలెట్లు పరిశుభ్రంగా ఉండటం, వాటికి నిరంతర నీటి సరఫరా ఉండటం, అవసర మైన పారిశుద్ధ్య సదుపాయాలు అందుబా టులో ఉండటం అత్యంత ముఖ్యమని వారు పేర్కొంటున్నారు. టాయిలెట్లు ఉన్నప్పటికీ వాటి నిర్వహణ సరిగా లేకపోవడం, నీటి సదుపాయం లేకపోవడం, పరిశుభ్రత లోపించడం వంటి సమస్యలు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించడం, మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన,పోషక విలువలున్న ఆహారం అందించడం, పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం, అవసరమైన ఫర్నిచర్ అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యార్థులకు అందాల్సిన పుస్తకాలు, యూనిఫామ్‌లు సకాలంలో అందకపోవడం లేదా నాణ్యత లోపించడం వారి చదువుపై ప్రభావం చూపే అవకాశం ఉందని వారు అంటున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో ఆహార నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ, తాగునీటి సదుపాయం వంటి అంశాలను కూడా అధికారులు తరచూ తనిఖీ చేయాలని కోరుతున్నారు. ఇవన్నింటి కంటే ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించడంపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు. ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాన్ని గుర్తించి, వారి స్థాయికి అనుగుణంగా బోధన అందించడం, విద్యార్థుల హాజరు, అభ్యసన ఫలితాలు, ఉపాధ్యాయుల పనితీరు వంటి అంశాలను నిరంతరం సమీక్షించడం అవస రమని వారు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెంచాలంటే పాఠశాలల్లో ఉన్న ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గుచూపడం వంటి పరిణామాలకు పాఠశాలల్లోని మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు కూడా ఒక కారణంగా మారకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని తల్లి దండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడం ద్వారా పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నప్పటికీ, ఆ నిధుల వినియోగం, పనుల నాణ్యత, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ తప్ప నిసరిగా ఉండాలని తల్లిదండ్రులు కోరుతు న్నారు. పాఠశాల నిర్వహణ కమిటీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికా రులు సమన్వయంతో పనిచేసి పాఠశాలల వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిం చాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసే యూనిఫామ్‌లు, పుస్తకాలు, ఫర్నిచర్ తదితర వస్తువుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే విషయంపై పారదర్శకంగా తనిఖీలు నిర్వహించా లని, నాణ్యత లోపాలు ఉన్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజ లు కోరుతున్నారు. పాఠశాలల్లోని మౌలిక వసతుల కొరతను కేవలం తాత్కాలికంగా పరిష్కరించకుండా శాశ్వత పరిష్కారం చూపాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యా ర్థులకు ఓటు హక్కు లేకపోయినా వారి భవి ష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుతో ముడిపడి ఉందని, పిల్లల అవసరాలను రాజకీయ కోణంలో కా కుండా విద్యా హక్కు, బాలల సంక్షేమం, సామాజిక బాధ్యతగా చూడాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై చర్చలు, హామీలు వినిపిస్తున్న ప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రతి పాఠశాల పరిస్థితిని అధికారులు అంచనా వేసి సమ స్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు అంటున్నారు. ఇకనైనా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన యూనిఫామ్ దుస్తులు, సకాలంలో పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన టాయిలెట్లు, సరైన తరగతి గదులు, ఫర్నిచర్, అవసరమైన విద్యా వనరులు, నాణ్యమైన బోధన అందేలా ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేయకుండా పేద పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తల్లిదండ్రులు మనోవేదనతో విజ్ఞప్తి చేస్తున్నారు. యూనిఫామ్ దుస్తుల నాణ్యతపై వస్తున్న ఫిర్యాదులు వాస్తవమైతే వాటిపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను వెల్లడించడంతో పాటు, లోపాలు ఉన్నట్లయితే వెంటనే సరిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు. పిల్లల పట్ల బాధ్యతతో వ్యవహరించి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి గౌరవప్రదమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన విద్యా వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రు లు స్పష్టం చేస్తున్నారు.

# మై హోమ్ ‘భూ’మఫియా

**మొదటిపేజీ తరువాయి**

అధికారిక రికార్డులు, న్యాయపరమైన నిర్ణయాలు పరిశీలించాలి.రాయదుర్గం భూముల వ్యవహారంలోనూ 31. 35 ఎకరాలకు సంబంధించి అప్పట్లో వివాదం తలెత్తిం ది. ఈ భూముల బదిలీపై కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. సంబంధిత సంస్థ తరఫున మాత్రం ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు ఎలాంటి ప్రత్యేక ప్రయోజనం కాదని వాదనలు వినిపించాయి.ఇటీవల కూడా తెలంగాణలో భూముల యాజమాన్యం, 22-A జాబితా, ప్రభుత్వ భూములపై అధికార-ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు కొనసాగుతున్నాయి. కేటీఆర్ 22- ఏ భూముల వ్యవహారంపై న్యాయ విచారణ కోరారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వానికి సంబంధించిన భూవ్యవహారాలపై విచారణలు చేపడుతోంది.

**అసలు ప్రశ్న ఇదే...**

ఒకరి మీద ఆరోపణలు చేస్తే విచారణ జరపాలి.
మరొకరి మీద ఆరోపణలు వస్తే కూడా విచారణ జరపాలి.
రాజకీయ పార్టీ మారితే భూములపై నిబంధనలు మారకూడదు. వ్యక్తి మారితే విచారణ ప్రమాణాలు మారకూడదు.

**హైదరాబాద్‌లో భారీ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతి భూమికి.**

- అసలు యజమాని ఎవరు?
- భూమి ఎలా వచ్చింది?
- ప్రభుత్వ భూమి అయితే ఏ విధానంలో కేటాయించారు?
- ఈ-వేలం జరిగిందా?
- ఎంత ధరకు కొనుగోలు చేశారు?
- కంపెనీల వెనుక అసలు లబ్ధిదారులు ఎవరు?
- రాజకీయ నాయకులతో ఏమైనా ప్రత్యక్ష లేదా పరోక్ష వ్యాపార సంబంధాలున్నాయా?
- బినామీ ఆరోపణలకు ఆధారాలున్నాయా?..అనే ప్రశ్నలకు రిజిస్ట్రేషన్, రెవెన్యూ, కంపెనీ, కోర్టు రికార్డుల ఆధారంగా సమాధానాలు ప్రజల ముందుంచాలి.

**10 ఎకరాలపై విచారణ సరిపోతుందా?**


చిన్న భూవివాదాలపై మాత్రమే రాజకీయ రగడ చేయడం కాకుండా హైదరాబాద్‌లో వేల కోట్ల విలువైన భూములకు సంబంధించిన అన్ని వ్యవహారాలపై ఒకే ప్రమాణంతో విచారణ జరగాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

**ఎవరైనా తప్పు చేసి ఉంటే చర్యలు తీసుకోవాలి.**


- ఎవరిపై ఆరోపణలు నిరాధారమైతే వాటిని కూడా స్పష్టం చేయాలి.
- భూమి ఎవరిది అన్నది రాజకీయ ప్రసంగాలు నిర్ణయించకూడదు.
- రికార్డులు, దర్యాప్తు, న్యాయస్థానాల నిర్ణయాలే తుది సమాధానం చెప్పాలి.
- హైదరాబాద్ భూముల విషయంలో ప్రజలకు కావాల్సింది రాజకీయ ఆరోపణలు కాదు ఆధారాలతో కూడిన పూర్తి నిజం.

సాధారణ ప్రజల భూములను నిషేధిత జాబితాలలో పొందుపరిచి వేధిస్తున్న ప్రభుత్వం సామాన్య ప్రజల పూరి గుడిసెలను అకారణంగా, దౌర్జన్యంగా కూల్చివేస్తున్న ప్పుడు బడా వ్యాపారుల ఆస్తులను ఎందుకు జప్తు చేయలేకపోతుందని బడా వ్యాపారస్తుల అక్రమాస్తులపై కొరడా ఎందుకు ఝులిపించలేకపోతుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.





# హసన్‌పర్తి పీఏసీఎస్‌కు నూతన కమిటీ నియామకం



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Agri & Cooperation Department – Appointment of alternative Non-Official Person-In-Charge Committee to the PACS Hasanparthy Ltd., Hanumakonda District in place of existing PIC Committee U/s 32(7) (a) of the TCS Act 1964 for a period of (6) months or till the elections are conducted or till further orders of Government whichever is earlier-Orders-Issued.

AGRICULTURE AND COOPERATION (COOP.II) DEPARTMENT

G.O.Rt.No:- 574 — Dated:16.09.2026.

Read the following:

1. G.O. Rt. No.597, dated: 19.12.2025 of Agri & Coop (Coop.II) Dept.
2. Hon'ble High Court Orders dt.09.01.2026 in W.P No.263 of 2026.
3. G.O. Rt. No.199, dated: 27.04.2026 of Agri & Coop (Coop.II) Dept.
4. Hon'ble High Court Orders dt.29.04.2026 in W.P No.39992/2025 & batch cases.
5. From the Spl. Commissioner for Cooperation and Registrar of Cooperative Societies, Telangana Lr. Rc. No.8719/2018-PACS –V/15, dt:03.09.2026 along with report of the DCO, Hanumakonda District.

****

ORDER:-

*In the reference 4th read above the Hon'ble High Court held that "the cause in the present batch of Writ Petitions does not survive for adjudication any more in view of the issuance of the G.O Rt No.199 dated.27.04.2026 withdrawing the impugned G.O Rt No.597 A&C (Coop.II) Dept. dated.19.12.2025. It is however observed that till a decision is taken by the Government on the subject issue the elected managing committee existing as on 14.02.2025 shall continue". Accordingly, the orders of the Hon'ble High Court have been complied with, by allowing the Managing Committee Members existing as on the said date to continue till date.*

2. In the reference 5th read above, based on the report of the DCO, Hanumakonda, the Special Commissioner for Cooperation and Registrar of Cooperative Societies, Hyderabad, has stated that after issue of G.O.Rt.No.386 A&C (Coop.II) Dept., dt-14.08.2025, DCO Hanumakonda has issued proceedings Rc.No.1453/2025-C, dt:04.09.2025 citing the then Managing Committee as deemed fit as on date of the said proceedings.

Further, an examination of the statutory audit reports, financial statements and connected records for PACS Hasanparthy Ltd., Hanumakonda District reveals serious lapses, structural failures and statutory violations committed by the Person-in-Charge Committee during their tenure as the Managing Committee, including:

- Non-Recovery of Overdue Loans (NPA): The Society's financial records as of March 31, 2026, reflect Non-Performing Assets (NPAs) amounting to ₹64,66,862/-. The Managing Committee violated Bye-laws by failing to review default accounts and neglecting to initiate legal recovery proceedings against defaulting borrowers.
- Failure to Settle Sundry Debtors: Outstanding Sundry Debtors totaling ₹55,17,837.18 as on March 31, 2026, failing to reconcile, settle, or recover these long-pending balances during its tenure demonstrates actionable negligence of Managing Committee.
- Director Disqualification & Administrative Negligence: Director Sri Veesam Karunakar Reddy (S/o Sambashiva Reddy, Hasanparthy village) absented himself from three or more consecutive Managing Committee meetings without obtaining prior leave of absence or submitting valid grounds, yet the committee failed to recommend their removal.
- The committee neglected to report key financial details to the General Body, specifically failing to present disclosures on loans granted to committee members and reports on property disposals and write-offs.
- Negligence in Publishing Defaulter Lists and Collecting Receivables: The committee failed to publish required lists of defaulting members or initiate recovery proceedings against them.
- Unrectified Audit Defects: Audit defects pointed out in the statutory audit report for the year 2024- 25 remained un-rectified.

These actions and omissions violate the Telangana Cooperative Societies (TCS) Act and Rules, 1964, as well as the bye-laws of the society, rendering the existing Managing Committee unfit and unsuitable for continuation.

3. Government after careful examination of the report submitted by the Special Commissioner for Cooperation and Registrar of Cooperative Societies, Hyderabad along with the report of the DCO, Hanumakonda, has come to a conclusion that the core objectives of the cooperative credit movement cannot be achieved if the existing managing committee of the PACS Hasanparthy Ltd., Hanumakonda District is allowed to continue. Further the reorganization of PACSs is pending which is under consideration of the Government and conducting elections to the PACSs is not possible at this juncture.

4. Therefore, the Government hereby appoint the alternative Non-official PIC Committee to manage the affairs of the PACS Hasanparthy Ltd., Hanumakonda District in place of existing PIC Committee under section 32 (7) (a) of TCS Act, 1964 for a period of (6) months or till the elections are conducted or till further orders of the Government whichever is earlier with the following members:

| Sl.No | Name | Designation |
|---|---|---|
| 1 | Sri. Pingili Venkatram Narsimha Reddy | Chairperson |
| 2 | Sri. Ramancha Prabhakar | Person |
| 3 | Sri. Goli Venkataranga Reddy | Person |
| 4 | Sri. Vatte Srinivas Reddy | Person |
| 5 | Sri. Vennapureddy Rayapu Reddy | Person |
| 6 | Sri. Gadam Sridhar | Person |
| 7 | Smt. Nedunuri Radamma | Person |
| 8 | Sri. Janagani Naveen Kumar | Person |
| 9 | Sri. Saini Ramaraju | Person |
| 10 | Sri. Janagani Dayakar | Person |
| 11 | Smt. Gorre Mallikamba | Person |
| 12 | Sri. Bigulla Lingaiah | Person |
| 13 | Sri. Palakurthy Ramulu | Person |

5. The Spl. Commissioner for Cooperation & Registrar of Cooperative Societies, Telangana, Hyderabad shall take further necessary action in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

K.SURENDRA MOHAN
APC & SECRETARY TO GOVERNMENT.

To
The Spl. Commissioner for Cooperation & Registrar of Coop. Societies, Telangana, Hyderabad.
Copy to:
The P.S. to Principal Secretary to C.M.
The O.S.D to Minister for Agriculture & Cooperation.
The P.S. to APC & Secretary to Government Agri & Coop. Dept.
Sf/Sc

//FORWARDED BY ORDER//
SECTION OFFICER.

**హన్మకొండ, 18 సెప్టెంబర్,(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన ప్రత్యామ్నాయ నాన్-ఆఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీని నియమించింది. ఈ మేరకు వ్యవసాయ, సహకార శాఖ జీవో ఆర్‌టీ నంబర్ 574ను సెప్టెంబర్ 16, 2026న జారీ చేసింది. తెలంగాణ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్-1964లోని సెక్షన్ 32(7)(ఎ) ప్రకారం ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. నూతన కమిటీ ఆరు నెలల పాటు లేదా పీఏసీఎస్ ఎన్నికలు జరిగే వరకు లేదా ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు-ఏది ముందైతే అది వరకు కొనసాగనుంది. ఈ నూతన కమిటీకి పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. సభ్యులు గా రామంచ ప్రాభాకర్, గోలి వెంకటరంగారెడ్డి, వట్టే శ్రీనివాస్‌రెడ్డి, వెన్నపునెడ్డి రాయపు రెడ్డి, గడ్డం శ్రీధర్, నెడునూరి రాదమ్మ, జనగాని నవీన్ కుమార్, సైనీ రామరాజు, జనగాని దయాకర్, గొర్రె మల్లికాంబ, బిగుల్ల లింగయ్య, పాలకుర్తి రాములు నియమితులయ్యారు. పీఏసీఎస్‌కు సంబంధించిన స్టాట్యూటరీ ఆడిట్ నివేదికలు, ఆర్థిక వివరాలు, ఇతర రికార్డులను పరిశీలించిన అనంతరం గత పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీ హయాంలో పలు ఆర్థిక, పరిపాలనా లోపాలు ఉన్నట్లు అధికారుల నివేదికల్లో పేర్కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. 2026 మార్చి 31 నాటికి రూ. 64,66,862 నాన్-పెర్ఫార్మింగ్ ఆస్తులు (ఎన్‌పీఏలు) ఉన్నట్లు, అలాగే రూ. 55, 17, 837.18 సండ్రీ డెబ్టర్స్ బకాయిలు ఉన్నట్లు జీవోలో పేర్కొన్నారు. అదేవిధంగా రుణాల వసూళ్లు, బకాయిల పరిష్కారం, డిఫాల్టర్ సభ్యులపై చర్యలు, జనరల్ బాడీకి ఆర్థిక వివరాల సమర్పణ, ఆడిట్ లోపాల పరిష్కారం తదితర అంశాల్లో నిర్లక్ష్యం జరిగినట్లు ఉత్తర్వుల్లో ప్రస్తావించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన స్టాట్యూటరీ ఆడిట్‌లో గుర్తించిన లోపాలు కూడా పరిష్కరించబడలేదని ప్రభుత్వం పేర్కొంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో పీఏసీఎస్ హసన్‌పర్తి ప్రస్తుత కమిటీని కొనసాగించడం ద్వారా సహకార రుణ వ్యవస్థ లక్ష్యాలను సాధించడం సాధ్యం కాదని ప్రభుత్వం నిర్ణయించినట్లు జీవోలో వెల్లడించింది. పీఏసీఎస్‌ల పునర్వ్యవస్థీకరణ అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉన్నందున, ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ కమిటీని నియమించినట్లు పేర్కొంది. నూతన కమిటీ పీఏసీఎస్ పరిపాలనా వ్యవహారాలను నిర్వహించనుంది. తదుపరి అవసరమైన చర్యలను తెలంగాణ సహకార సంఘాల ప్రత్యేక కమిషనర్, రిజిస్ట్రార్ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.




## ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సన్నాహక సమావేశం

**వరంగల్, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనములతో, సకల కళా సాంస్కృతిక మండలి సౌజన్యంతో తెలంగాణ సంకీర్తన మండలి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సన్నాహక సమావేశాన్ని ఈ నెల 20వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు సకల కళా సాంస్కృతిక మండలి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సుధాకర్ తెలిపారు. కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంకీర్తన రంగాల అభివృద్ధి, కళాకారుల ఐక్యత, భవిష్యత్ కార్యక్రమాలపై సమావేశంలో చర్చించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి వివిధ కళా, సాంస్కృతిక రంగాలకు చెందిన కళాకారులు, సంస్థల ప్రతినిధులు, రాష్ట్ర నాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయశంకర స్వామీజీ, డా. భవాని ప్రసాద్, లయన్ డా. పద్మజాదేవి, జనసేన పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్, సకల కళా సాంస్కృతిక మండలి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సుధాకర్, సీనియర్ జర్నలిస్ట్, రాష్ట్ర సలహాదారు చీర భరత్ కుమార్ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళాశాసనములతో నిర్వహించే ఈ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కళాకారులు, సాంస్కృతిక కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, సంబంధిత రంగాల ప్రతినిధులు తప్పక హాజరు కావాలని సకల కళా సాంస్కృతిక మండలి రాష్ట్ర సలహాదారు చీర భరత్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.



## కేసీఆర్ కుటుంబ భూములపై విచారణ జరపాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోహన్ గౌడ్**

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

కేసీఆర్ కుటుంబానికి అంతటి భారీ స్థాయిలో భూములు ఎక్కడి నుంచి వచ్చాయో తేల్చేందుకు సమగ్ర విచారణ జరపాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే,రిటైర్డ్ ఐపీఎస్ కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు అయినవోలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ గౌడ్ మాట్లాడుతూ...మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కుటుంబ ఆస్తులపై కాంగ్రెస్ పార్టీ ఐనవోలు మండల అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ ఆరోపణలు చేశారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన భూముల వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే బహిర్గతం చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎన్నికల అఫిడవిట్ల ప్రకారం, 2009లో కేసీఆర్‌కు ఎలాంటి భూమి లేదని, 2014 నాటికి 35 ఎకరాలు ఉండగా, 2018 నాటికి ఆ విస్తీర్ణం మరింత పెరిగిందని తెలిపారు. 2023 నాటికి కేసీఆర్ పేరిట 53 ఎకరాలు ఉండగా, కేటీఆర్ మరో 67 ఎకరాలు కొనుగోలు చేశారని వివరించారు. మొత్తంగా 2023 నాటికే ఆ కుటుంబం పేరిట 123 ఎకరాలు భూమి ఉందని పేర్కొన్నారు. అఫిడవిట్లలో ప్రకటించిన ఆస్తులకు, వాస్తవాలకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబానికి 9 జిల్లాలోని 24 మండలాల్లో 31 గ్రామాల్లో 439 ఎకరాలున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,సర్పంచ్లు అన్ని గ్రామాల అధ్యక్షులు,వార్డు మెంబర్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిళలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగార్థులకు స్క్రీనింగ్ పరీక్ష నమోదుకు రేపే చివరి గడువు

**-ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత పోలీసు పరీక్షల శిక్షణ**

**వరంగల్, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

పోలీసు శాఖలో సబ్‌ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ ఉద్యోగా లకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత పోలీసు పరీక్షల శిక్షణ అందించేందుకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనరేట్ తెలిపింది. ప్రజాప్రతి నిధులు, జిల్లా కలెక్టర్ల సహకారంతో నిర్వహించనున్న ఈ ఉచిత శిక్షణ కార్యక్రమానికి అభ్యర్థుల ఎంపిక కోసం స్క్రీనింగ్ పరీక్షను ఈ నెల 20వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నారు. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులు స్క్రీనింగ్ పరీక్షకు హాజరయ్యేందుకు ముందుగా తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అభ్యర్థులు ఈ నెల 19వ తేదీ శనివారం రాత్రి 8 గంటలలోపు గూగుల్ ఫారం ద్వారా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఇందుకోసం https://forms. gle/Mn WvoZG hA9mFCXCC6 లింక్‌ను అందుబాటులో ఉంచారు. గూగుల్ ఫారం లింక్‌ను తాజాగా నవీకరించినట్లు, అభ్య ర్థులు ఈ విషయాన్ని గమనించాలని పోలీస్ కమిషనరేట్ పేర్కొంది. స్క్రీనింగ్ పరీక్షను వరంగల్‌లోని దేశాయిపేట సీకేఎం కళాశాలలో, హనుమకొండలోని రామారం ఎస్వీ ఎస్ కళాశాలలో, జనగామలోని యశ్వంతపూర్ క్రాస్ రోడ్‌లో ఉన్న సీజేఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో, పరకాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, నర్సంపేటలోని లక్నేపల్లిలో ఉన్న బిట్స్ కళాశాలలో నిర్వహించనున్నారు. పోలీసు ఉద్యోగాల కోసం సన్నద్ధ మవుతున్న అభ్యర్థులు నిర్ణీత గడువులోగా నమోదు చేసు కుని స్క్రీనింగ్ పరీక్షకు హాజరు కావాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సూచించింది. ఉచిత పోలీసు పరీక్షల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ సాధనకు కృషి చేయాలని అధికారులు కోరారు.

## అంబేద్కర్‌పై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

**- మనువాద భావజాలానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలి**

**: కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**

**హన్మకొండ, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**





భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలకు, రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా సాగుతున్న మనువాద భావజాలాన్ని ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో రాజ్యాంగ పుస్తకం, రాజ్యాంగ స్థూపం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంద సంపత్ మాట్లాడుతూ అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు, దుష్ప్రచారం చేయడం రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయ విలువలను అవమానించడమేనని పేర్కొన్నారు. అంబేద్కర్ కల్పిత నాయకుడంటూ ప్రచారం చేయడం, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం, రాజ్యాంగాన్ని రద్దు చేయాలనే డిమాండ్లు చేయడం వంటి చర్యల ద్వారా అట్టడుగు వర్గాల హక్కులను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంద సంపత్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రజాసంఘాలు, దళితులు, బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా నిలిచి అంబేద్కర్ ఆశయాలను పరిరక్షించాలని కోరారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి ప్రాథమిక విలువలను కల్పించిందని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. వ్యవసాయ కూలీలు, పేదలు, అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణకు రాజ్యాంగం కల్పించిన అవకాశాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్‌పై దుష్ప్రచారం, అవమానకర వ్యాఖ్యలు, సామాజిక విద్వేషాన్ని రెచ్చగొట్టే చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని మంద సంపత్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ చారిత్రక పాత్రను వక్రీకరించే ప్రయత్నాలను అడ్డుకోవాలని, అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలు, రాజ్యాంగ ప్రతులను అవమానించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలు, కళాశాలల్లో అంబేద్కర్ జీవితం, రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కుల వివక్ష, అంటరానితనం, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్, రాజ్యాంగం, సామాజిక న్యాయంపై దాడులను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కొంటామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, కులాంతర వివాహాల వేదిక రాష్ట్ర నాయకులు ఇస్లావత్ రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు రేణుకుట్ల చందర్, జగనాల ఉప్పలయ్య, రామస్వామి నేతకాని, భారతి, సురేష్, నకరికంటి సుకర్ణ, సిరిమల్లె సుభద్ర, సుగుణ, ప్రమీల, వసంత, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు చెరువు ప్రాంతాన్ని ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయాలి

**- తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కలెక్టర్‌కు వినతి**

**వరంగల్, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**



చారిత్రాత్మక వరంగల్ మహానగరంలోని ఉర్సు చెరువు ముందు ప్రాంతాన్ని ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేసి, పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఉర్సు చెరువు ముందు ప్రాంతం ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన ప్రదేశమని, దీనిని సమగ్రంగా అభివృద్ధి చేస్తే ప్రజలకు ఆహ్లాదంతో పాటు వరంగల్ నగరానికి మరో పర్యాటక ఆకర్షణగా మారుతుందని నాయకులు తెలిపారు. హైదరాబాద్ ట్యాం క్‌బండ్, ఉప్పల్--రామంతాపూర్ చెరువు పరిసర ప్రాంతా లను అభివృద్ధి చేసిన విధంగా ఉర్సు చెరువు ప్రాంతాన్ని కూడా సుందరీకరించాలని కోరారు. చెరువు ముందు ప్రాంతంలో వివిధ సంఘ సంస్కర్తలు, సామాజిక ఉద్యమ కారులు, మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి వారి జీవిత చరిత్ర, సేవలు, స్ఫూర్తిని భావితరాలకు పరిచయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తమ జాతి ఆరాధ్య దైవం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్ర హంతో పాటు తెలంగాణ సిద్ధాంతకర్త, దివంగత డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాలను కూడా ఉర్సు చెరువు ప్రాంతంలో ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడంతో స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణం, నగరానికి కొత్త పర్యాటక ఆకర్షణ, యువతకు మహనీయుల జీవితాలపై అవగాహన కలిగే అవకాశం ఏర్పడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలసి వినతి పత్రం సమ ర్పించిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమా చార్యులు, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు పెందోట సురేష్ కుమార్, వీణవంక సదానందం, రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, సిద్దోజు వీరన్న పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని వ్యాపారికి తీవ్ర గాయాలు

**- హసన్‌పర్తి పోలీసుల కేసు నమోదు**

**- హైదరాబాద్‌లో చికిత్స**

**- వివరాలను వెల్లడించిన ఇన్‌స్పెక్టర్ ఎ మహేందర్**

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 18 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల రోడ్డులో గ్రీన్‌వుడ్ పాఠశాల సమీపంలో ఈ నెల 15న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యాపారి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై బాధితుడి సోదరుడు ఉప్పుల శివప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం నెరెళ్ల గ్రామానికి చెందిన ఉప్పుల ఓంప్రకాష్ (53) వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. సెప్టెం బర్ 15న తన కుమారుడిని రైలెక్కించేందుకు ద్విచక్ర వాహ నం నంబర్ టీఎస్--03--ఈడబ్ల్యూ--4251పై వరంగల్ కు వెళ్లాడు. అనంతరం రాత్రి తన స్వగ్రామమైన నెరెళ్లకు తిరిగి వెళ్తుండగా అంబాల రోడ్డులోని గ్రీన్‌వుడ్ పాఠశాల సమీపంలో రాత్రి సుమారు 9:50 గంటల సమయంలో ప్రమాదం జరిగింది. ఓం ప్రకాష్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన టీఎస్--24--జే--1650 నంబర్ గల ట్రాక్టర్ ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం ధాటికి ఓం ప్రకాష్ తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి అంబులెన్స్‌కు సమాచారం అందించారు. క్షతగాత్రుడిని తొలుత ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో అనంతరం శరణ్య ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యం కొనసాగుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌ను ఎర్రగట్టు గుట్టకు చెందిన ఆకుల సందీప్గా పోలీసులు గుర్తించారు. బాధితుడి సోదరుడు ఉప్పుల శివప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, వాహనాల వివరాలు, డ్రైవర్ పాత్ర తదితర అంశాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem
శనివారం 19- 09- 2026
www.jaibheemtv.com




## ఏధిర పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ

- సిబ్బంది హాజరు, మందుల నిల్వ, వ్యాక్సిన్ల భద్రతపై సమీక్ష
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశం

**ఏటూరునాగారం, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

వెంకటపురం మండలం ఏధిర గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ లెనిన్ వత్సల్ టొప్పో, ఐఏఎస్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి విస్తృతంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల నిల్వ, వ్యాక్సిన్ల భద్రత, రోగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసిన పీవో, మంజూరైన మొత్తం సిబ్బంది సంఖ్య, వివిధ పోస్టులు, ఖాళీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో అందుబాటులో ఉన్న సిబ్బందిని వ్యక్తిగతంగా ధృవీకరించారు. సిబ్బంది క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని అందుబాటులో ఉన్న పల్లె దవాఖానా వైద్యాధికారిని ఆదేశించారు. అనంతరం ఫ్రీజర్‌లో భద్రపరిచిన కోల్డ్ స్టోరేజ్ వ్యాక్సిన్లు, ఇంజెక్షన్లను పరిశీలించారు. వ్యాక్సిన్లను నిర్దేశిత ఉష్ణోగ్రతలో భద్రపరిచేందుకు విద్యుత్ సరఫరా నిరంతరం అందుబాటులో ఉంటుందా అనే విషయాన్ని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. జనరల్ మెడిసిన్ స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసిన పీవో, అందుబాటులో ఉన్న మందుల నిల్వ, తయారీ తేదీ, గడువు తేదీలను పరిశీలించారు. పీహెచ్‌సీకి వచ్చిన మందుల స్టాక్‌ను నమోదు చేయడంతో పాటు, సబ్‌సెంటర్లు, పీహెచ్‌సీ ఫార్మసీలకు పంపిణీ చేసిన మందుల వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేక రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధులకు అవసరమైన మందులతో పాటు పాము కాటు, కుక్కకాటు తదితర అత్యవసర పరిస్థితులకు అవసరమైన వ్యాక్సిన్లు, మందులను అదనపు నిల్వగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పీహెచ్‌సీలోని ఇన్‌పేషెంట్ వార్డులను పరిశీలించిన పీవో, రోగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మరుగుదొడ్లు తదితర వాటి పనితీరును తనిఖీ చేశారు. ప్రాంతంలో ఎక్కువగా నమోదవుతున్న వ్యాధుల వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యేలా నివాస ప్రాంతాల్లో తరచుగా వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీకి వచ్చిన రోగులతో పీవో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న పెన్షన్లు, పౌర సరఫరాల ద్వారా నిత్యావసర వస్తువుల సరఫరా వంటి అంశాలపై కూడా ఆరా తీశారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సమయంలో వైద్య సేవలను వినియోగించుకోవాలని రోగులకు సూచించారు. రాత్రి వేళల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే పరిస్థితి, సిబ్బందికి వసతి సౌకర్యం తదితర అంశాలను కూడా వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఏవైనా అవసరాలు ఉంటే తదుపరి చర్యల కోసం ఐటీడీఏ డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారితో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలపై కూడా పీవో వివరాలు తెలుసుకున్నారు. పీహెచ్‌సీకి 108 అంబులెన్స్, బైక్ అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయా అని వైద్యాధికారిని ప్రశ్నించారు. అత్యవసర రోగులను పీహెచ్‌సీ లేదా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించేందుకు అలుబాక గ్రామ కేంద్రంగా 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంటాయని వైద్యాధికారి వివరించారు. ప్రజలకు వైద్య సేవలు నిరంతరాయంగా, నాణ్యంగా అందేలా సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని, మందులు,అత్యవసర వైద్య సామగ్రి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పీవో లెనిన్ వత్సల్ టొప్పో సూచించారు.

## మిల్లర్లపై అనవసర భారం మోపే ఉద్దేశం లేదు

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సరఫరాలపై అధికారులతో ప్రత్యేకంగా కసరత్తు చేయాలని సూచించినట్లు చెప్పారు. సమస్యలపై మరోసారి నాలుగైదు రోజుల్లో మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఏకపక్ష నిర్ణయాలకు తావులేకుండా చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరిస్తామని ఉత్తమ్ అన్నారు. రైతుల ప్రయోజనాలు, ప్రజాధనం, మిల్లింగ్ రంగం స్థిరత్వం మధ్య సమతుల్యత సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేస్తూ.. ప్రస్తుతం కొనసాగుతున్న సమ్మెను విరమించి ప్రభుత్వంతో చర్చలకు సహకరించాలని మిల్లర్లకు విజ్ఞప్తి చేశారు.

## చెరువులు, నాలాల పరిరక్షణకు

# పకడ్బందీ చర్యలు

- ఎఫ్‌టీఎల్ మార్కింగ్ చేపట్టాలి
- ఇరిగేషన్, కుడా, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి







**హన్మకొండ, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

వరంగల్, హనుమకొండ జిల్లాల పరిధిలోని చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ ఛైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికాకుండా వాటి పరిధిని స్పష్టంగా గుర్తించి, క్షేత్రస్థాయిలో ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) మార్కింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. శుక్రవారం ఖిలా వరంగల్‌లోని గుండు చెరువు ప్రాంగణంలో వరంగల్, హనుమకొండ జిల్లాల పరిధిలోని చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన చెరువుల పరిరక్షణ కమిటీ (లేక్ ప్రొటెక్షన్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల పరిధిలోని చెరువులు, కుంటలు, నాలాల విస్తీర్ణం, ప్రస్తుత పరిస్థితి, ఆక్రమణలు, పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులు సమగ్రంగా సమీక్షించారు. వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని చెరువులు, కుంటలు, నాలాలను నోటిఫై చేసే ప్రక్రియను సంబంధిత అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లు సూచించారు. ప్రతి నాలాకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, పూర్తి స్థాయి ఫీల్డ్ రిపోర్టులను సమర్పించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. చెరువులు, కుంటలకు సంబంధించి ఎఫ్‌టీఎల్ నోటిఫికేషన్ జారీ చేయడానికి ముందు క్షేత్రస్థాయి ఫీల్డ్ రిపోర్టులు అత్యంత కీలకమని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికాకుండా వాటి సరిహద్దులను క్షేత్రస్థాయిలో స్పష్టంగా గుర్తించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురికాకుండా అవసరమైన మార్కింగ్ చేపట్టి, వాటి పరిరక్షణకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు.

చెరువుల పరిధిలోని భూముల విషయంలో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. నాలాల కన్వర్షన్ విషయంలోనూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్లు సూచించారు. ఏదైనా నాలా కన్వ ర్షన్ ప్రక్రియ చేపట్టే ముందు సంబంధిత అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించుకోవాలని ఆదేశించారు. రికార్డుల్లో ఉన్న వివరాలతో పాటు క్షేత్రస్థాయి పరిస్థి తులను పరిశీలించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణ ఒక్క శాఖ బాధ్యత కాదని, సాగునీటిపారుదల, రెవెన్యూ, కుడా, సర్వే, అటవీ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్లు పేర్కొ న్నారు. చెరువుల అసలు విస్తీర్ణం, ఎఫ్‌టీఎల్ పరిధి, శిఖం భూములు, నాలాల మార్గాలు తదితర అంశాలపై సంబంధిత శాఖలు సమగ్ర సమాచారాన్ని సిద్ధం చేసి, పరిరక్షణ చర్యలను మరింత పటిష్టం చేయాలని సూ చించారు. చెరువులు, కుంటలు, నాలాలు నగరాలు, పట్టణాల సహజ నీటి వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నందున వాటి పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు తెలిపారు. ఆక్రమణలు, అనధికార నిర్మాణాలు, నాలాల మార్గాల్లో మార్పులు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిబంధ నలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, వరంగల్ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ బి. నిఖిత, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీఓ సుమ, భూముల కొలతల శాఖ ఏడీ నూర్ సింగ్, సాగునీటిపారుదల శాఖ ఈఈలు మంగీలాల్, కిరణ్ కుమార్, కుడా ఈఈ భీమ్‌రావు, సీపీఓ రవీంద్ర రాడేకర్, ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి శిక్షణలు





- డాక్టర్ అనితా రెడ్డి

**హనుమకొండ, 18 సెప్టెంబర్, (జై భీమ్ న్యూస్)**

మహిళలు స్వయం ఉపాధి శిక్షణలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల అభివృద్ధి సమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు యమడాల హనుకాంత్ అధ్యక్షతన హనుమకొండ జిల్లా కొండపర్తి గ్రామంలో మహిళలకు టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన సందర్భంగా సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే 40 మంది పేద మహిళల కోసం నూతన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ అనితా రెడ్డి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సీఐ రమేష్ హాజరై శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు స్వయం ఉపాధి శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మహిళ ఆర్థికంగా ఎదిగితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని, మహిళాభివృద్ధిలోనే దేశాభివృద్ధి దాగి ఉందని పేర్కొన్నారు. నైపుణ్యం సాధించిన మహిళలకు ప్రభుత్వం అందించే రుణ సౌకర్యాలను వినియోగించుకుని, మహిళా సంఘాల సహకారంతో వ్యాపారాలు ప్రారంభించి అభివృద్ధి చెందాలని సూచించారు.సీఐ రమేష్ మాట్లాడుతూ మహిళల సాధికారత, భద్రత విషయంలో తమ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. మహిళలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. నూతనంగా శిక్షణ ప్రారంభిస్తున్న మహిళలకు ఉచితంగా టైలరింగ్ సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాం ఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ప్రాజెక్టు మేనేజర్ కరుణ, అజయ్, హనుకాంత్, వార్డు సభ్యులు కట్కూరి స్వాతి, కట్ట సంబరాజు, మాజీ సర్పంచ్ కట్కూరి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## యూఏఈ ప్రెసిడెంట్ షేక్ మొహమ్మద్‌తో ప్రధాని మోదీ భేటీ

**జై భీమ్ డెస్క్ న్యూస్:**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ ఇండియా –యూఏఈ పరస్పరం సహకరించుకునే దారిలో వెళ్తున్నాయి. తాజాగా భారత ప్రధాని నరేంద్ర మోదీ.. యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో మాట్లాడారు. శుక్రవారం షేక్ మొహమ్మద్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.సోదరుడు, యూఏఈ ప్రెసిడెంట్ షేక్ మొహమ్మద్ పుట్టిన రోజు సందర్భంగా ఆయనతో ఫోన్‌లో మాట్లాడాను. ఈ సందర్భంగా ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపాను. ఇరు దేశాల మధ్య ద్వైపా క్షిక సంబంధాలు బలోపేతం చేయడంపై, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై చర్చించుకున్నాం. అలాగే, ఈ ప్రాంతంలో శాంతి, భద్రత, స్థిరత్వం వంటి అంశాలపై కూడా చర్చలు జరిపాం అని మోదీ తన ట్వీట్లో పేర్కొన్నారు. ప్రభుత్వ వర్గాల ప్రకారం మోదీ, షేక్



మొహమ్మద్ మధ్య ఎనర్జీ, రక్షణ, టెక్నాలజీ, పెట్టుబడులు, హెల్త్ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. అయితే, ఒకపక్క పశ్చిమాసియలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరు దేశాధినేతలు చర్చలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది.



## కౌశలం - వర్క్ ఫ్రమ్ హోమ్‌లో ఉద్యోగ అవకాశాలు..

- సెప్టెంబర్ 19న ఇంటర్వ్యూలు
- ఎంఎస్ఎన్ లేబొరేటరీస్ ఆధ్వర్యంలో అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ ఎంపిక

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'కౌశలం (వర్క్ ఫ్రమ్ హోమ్)' కార్యక్రమంలో భాగంగా ఎంపికైన అర్హులైన అభ్యర్థులకు ప్రముఖ సంస్థ ఎంఎస్ఎన్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19న ఉద్యోగ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా స్వర్ణ గ్రామ/వార్డు అధికారిణి కె. రత్నకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులకు కౌశలం సర్వే నిర్వహించి, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం అర్హత సాధించిన అభ్యర్థులకు సంబంధిత స్వర్ణ గ్రామాలు, వార్డుల ద్వారా కౌశలం పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. రెండు దశల్లో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కౌశలం కార్యక్రమం ద్వారా అర్హత కలిగిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలను అందించేందుకు ప్రభుత్వం, సంబంధిత సంస్థల సమన్వయంతో ఈ ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. సెప్టెంబర్ 19, శనివారం ఉదయం 10 గంటల నుంచి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కె. రత్నకుమారి వెల్లడించారు. ఇప్పటికే కౌశలం పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు నిర్ణీత సమయానికి అవసరమైన ధ్రువపత్రాలతో హాజరై ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని సూచించారు. ఈ ఉద్యోగ ఎంపిక కార్యక్రమానికి జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్ కీర్తి చేకూరి, సమన్వయ శాఖల అధికారులు, ఎంఎస్ఎన్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ఆర్ ప్రతినిధులు తదితరులు పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem
శనివారం 19- 09- 2026
www.jaibheemtv.com


## మహిళలకు అండగా నిలవడంలో

# వన్ స్టాప్ సెంటర్ల పాత్ర కీలకం

**- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ**

**రాజమహేంద్రవరం, (జై భీమ్ న్యూస్)**

మహిళలకు అన్యాయం జరిగినప్పుడు వారికి అండగా నిలిచి, బాధితులకు సత్వర న్యాయం, అవసరమైన సహాయం అందించడంలో వన్ స్టాప్ సెంటర్ల పాత్ర అత్యంత కీలకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలోని మాతృ శిశు విభాగంలో శుక్రవారం వన్ స్టాప్ సెంటర్ల సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. బాధిత మహిళలకు అందించే సేవల్లో నాణ్యత, వేగాన్ని మరింత పెంచే ఉద్దేశంతో సిబ్బందికి ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 16 జిల్లాలకు చెందిన వన్ స్టాప్ సెంటర్ల సిబ్బందికి రాజమహేంద్రవరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. హింస, వేధింపులు, ఇతర సమస్యలకు గురైన మహిళలకు ఒకే చోట అవసరమైన సహాయం అందించడం వన్ స్టాప్ సెంటర్ల ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. లీగల్ కౌన్సిలింగ్, ఎఫ్ఐఆర్ నమోదులో సహాయం, కేసుల డాక్యుమెంటేషన్, న్యాయపరమైన అంశాలు, కేసుల నమోదు నుంచి తదుపరి చర్యల వరకు సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. బాధిత మహిళలతో సున్నితంగా వ్యవహరించడం, వారి గోప్యతను కాపాడటం, కేసుల వివరాలను సమగ్రంగా నమోదు చేయడం, సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకుని సత్వర సహాయం అందించడం వంటి అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. వివిధ కేసులతో పనిచేసే సిబ్బంది మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు సైకియాట్రిస్టులతో ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**సోషల్ మీడియా మోసాలపై అప్రమత్తత అవసరం**

సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలు, వేధింపుల పట్ల మహిళలు, యువతులు అప్రమత్తంగా ఉండాలని రాయపాటి శైలజ సూచించారు. మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న 'శక్తి యాప్'ను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. పిల్లల సోషల్ మీడియా వినియోగంపై తల్లిదండ్రులు బాధ్యతగా పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో కె. ఆనందరావు, డీఎస్పీ ఏ. శివప్రియ, పోలవరం, అల్లూరి జిల్లాల డీఎస్పీ వేణుగోపాల్, రాజమహేంద్రవరం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ సోఫియా, రాజమహేంద్రవరం, కాకినాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్లు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.









## పేద విద్యార్థినిపై ఉదారస్వభావం చాటుకున్న ప్రముఖ న్యాయవాది

- సమాజసేవలో భాగంగా ముందస్తుగా స్పందించిన జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శేఖర్ రావు
- తనలాగే దాతలు స్పందించి పేద విద్యార్థినికి సహాయపడాలని పిలుపునిచ్చారు
- తన వంతు సహాయంగా 10,000 ఆర్థిక సహాయం అందించి తన ప్రేమను చాటుకున్నారు
- సాధ్యమైనంత మేరకు తన మిత్రులతో సహాయం చేయిస్తానని హామీ ఇచ్చారు
- విద్యార్థినిని కష్టపడి చదవాలని డాక్టర్ కావాలని దీవించారు
- పేద బిడ్డకు సహాయపడిన న్యాయవాదిని అభినందిస్తున్న దళిత సంఘాలు
- జై భీమ్ కథనాలకు స్పందించిన శేఖర్ రావుకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపిన జై భీమ్ సంస్థల చైర్మన్ బరిగెల శివ

**వర్ధన్నపేట , (జై భీమ్ న్యూస్)**

ఆర్థిక ఇబ్బందులతో ఎంబీబీఎస్ విద్యను కొనసాగించేందుకు సహాయం కోసం ఎదురుచూస్తున్న ప్రతిభావంతురాలైన విద్యార్థినికి శ్రీ సాయి సమాజసేవలో భాగంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. విద్యార్థిని పరిస్థితిని వివరిస్తూ డాక్టర్ బరిగెల శివ రాసిన కథనానికి వెంటనే స్పందించిన తమవంతు సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. పేద విద్యార్థినిపై ఉదారస్వభావం ప్రముఖ న్యాయవాది శేఖర్ రావు చాటారు. తనలాగే దాతలు స్పందించి పేద విద్యార్థినికి సహాయపడాలని పిలుపునిచ్చారు. తన వంతు సహాయంగా 10,000 ఆర్థిక సహాయం అందించి తన ప్రేమను చాటుకున్నారు. సాధ్యమైనంత మేరకు తన మిత్రులతో సహాయం చేయిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థినిని కష్టపడి చదివి డాక్టర్ కావాలని దీవించారు. పేద బిడ్డకు సహాయపడిన న్యాయవాదిని దళిత సంఘాలు అభినందించాయి. ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న శేఖర్ రావు, ఆమె వైద్య విద్యకు తమవంతు సహకారం అందించడం ద్వారా మానవతా విలువలను చాటుకున్నారు. పేదరికం కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందిస్తే వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఒక విద్యార్థిని వైద్యురాలిగా తీర్చిదిద్దేందుకు సహాయం అందించడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. జై భీమ్ కథనాలకు స్పందించిన శేఖర్ రావుకు జై భీమ్ సంస్థల చైర్మన్ బరిగెల శివ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.



సామాజిక శాస్త్రవేత్త,కవి, రచయిత, డా. మేడపాటి ఇమ్మానుయేల్.



## మన కోపం శత్రువు కన్నా ప్రమాదకరమైనది.

**అమరావతి,(జై భీమ్ న్యూస్)**

కోపం.. అనేది మనిషిలో ఉండే ఒక బలహీనత, అతి పెద్ద శత్రువు!
కోపం.. ఆలోచన పొగొట్టి విచక్షణను కోల్పయేలా చేస్తుంది!
కోపం.. ఇక పై దీర్ఘ శ్వాసతో తరిమేయండి..
కోపం.. ఈక్వేషన్స్‌ను మార్చేస్తుంది, ఆయుష్షును క్షీణింపచేస్తుంది!
కోపం..ఉపాయం కాదు, విజ్ఞత కాదు. అపాయం!
కోపం.. ఊరికే ప్రతి దానికి వస్తూంటే- అగ్గిపుల్ల వెలిగించుకొని మనల్ని మనం కాల్చుకున్నట్టే!
కోపం.. ఋణమిస్తుందా? ఋణం తీరుస్తాదా?
కోపం.. ఎందుకు? తన కోపమే తన శత్రువు!
కోపం.. ఏలాంటి పరిష్కారాన్ని చూపించదు.
కోపం.. ఐనా, అర్థకాకపోతే చివర్కి విధ్వంసమ్!
కోపం..ఒక్కక్షణం ఓపికతో జయిస్తే బాధపడే వెయ్యిక్షణల్ని తప్పించుకున్నట్టే
కోపం.. ఓడిపోవడమెందుకు? కాస్త సహనంతో మనవారినందర్ని దగ్గర చేసుకోక!
కోపం..ఔరా! అలవాటుగా మారితే మానసిక వ్యాధిగా తీవ్ర పరిణామశీ!
కోపం..అందుకే వద్దు బ్రో.. తగ్గించుకోడాన్ని ప్రయత్నం మేలు!
కోపం.. ఐనా, ఆగ్రహం తెప్పించిన విషయాల నుండి దృష్టిని మరల్చండి...అని సామాజిక శాస్త్రవేత, కవి, రచయిత,డా. మేడపాటి ఇమ్మానుయేల్ తెలిపారు.

## జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో

# క్రెడిట్ ప్లాన్ పురోగతిపై సమీక్ష

- **విద్యా రుణాలపై అవగాహన పెంచి విద్యార్థులకు సహకరించాలి: శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్**
- **బ్యాంకర్లు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలో వార్షిక క్రెడిట్ ప్లాన్ (ఏసీపీ)--2026లో జూన్ త్రైమాసికం వరకు సాధించిన పురోగతిపై జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశంలో సమీక్ష నిర్వహించారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ ప్రాధాన్యతా రంగాలకు బ్యాంకులు అందిస్తున్న రుణాల పురోగతిని పరిశీలించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వై.వి. గణేష్, జడ్పీ సీఈఓ వసంత, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం తదితరులు పాల్గొన్నారు. లీడ్ జిల్లా మేనేజర్ గడ్డం జీవన్ కుమార్ జిల్లాలో రుణాల మంజూరు, లక్ష్యాల సాధనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు సంబంధించి రూ.8,640.53 కోట్ల వార్షిక రుణ లక్ష్యానికి గాను జూన్ త్రైమాసికం నాటికి రూ.2,228.47 కోట్ల రుణ సాధన నమోదైనట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ రంగంలో రూ.6,225.12 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,279.38 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ.2,203.77 కోట్ల లక్ష్యానికి గాను రూ.924.95 కోట్లు, విద్యా రుణాల విభాగంలో రూ.35.50 కోట్ల లక్ష్యానికి గాను రూ.2.32 కోట్ల రుణాలు సాధించినట్లు వివరించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించి ఎస్‌హెచ్‌జీ రుణాల కింద రూ.718.18 కోట్ల వార్షిక లక్ష్యానికి గాను జూన్ త్రైమాసికం వరకు రూ.236.61 కోట్ల రుణాలు మంజూరు చేసి 32.95 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. వ్యవసాయం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, విద్య తదితర ప్రాధాన్యతా రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ముఖ్యంగా విద్యా రుణాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించి అర్హులైన విద్యార్థులకు రుణాలు అందేలా బ్యాంకర్లు సహకరించాలని సూచించారు. రైతులు, ఇతర లబ్ధిదారులు రుణాల కోసం బ్యాంకులను ఆశ్రయించినప్పుడు వారికి సకాలంలో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బ్యాంకర్లకు సూచించారు. నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రాధాన్యతా రంగాలకు రుణాల పంపిణీలో అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రుణాల మంజూరు ప్రక్రియతో పాటు ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన వారికి చేరేలా సంబంధిత శాఖలు, బ్యాంకర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశం సందర్భంగా వార్షిక క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ యశ్వంత్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్/డిప్యూటీ జనరల్ మేనేజర్ కమలాకర్ గంటి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్ లారీ సీజ్

**- డ్రైవర్ అదుపులోకి.. వాహన యజమానితో సహా ఇద్దరిపై కేసు నమోదు**

**హసన్‌పర్తి, 18 సెప్టెంబర్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

ప్రభుత్వ అనుమతులు, పత్రాలు లేకుండా అక్రమంగా గ్రా వెల్ (మట్టి) తరలిస్తున్న టిప్పర్ లారీని హసన్‌పర్తి పోలీసులు సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకోవడంతో పాటు వాహన యజమానితో సహా ఇద్దరిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ సహాయ ఉప పరిశీలకుడు ఆర్. మల్లికార్జున్, సిబ్బం దితో కలిసి శుక్రవారం సాయంత్రం మండల పరిధిలో గస్తీ నిర్వహించారు. ఈ క్రమంలో సాయంత్రం 5.15 గంటల సమయంలో నల్లగుట్ట వై జంక్షన్ వద్ద గ్రావెల్ లోడ్‌తో వెళ్తున్న ఒక టిప్పర్ లారీని పోలీసులు అనుమానాస్పదంగా గుర్తించి తనిఖీ చేశారు. వాహన డ్రైవర్‌ను విచారించగా ఎలాంటి ప్రభు త్వ అనుమతి పత్రాలు లేకుండా లదేల్ల గ్రామం నుంచి గ్రావె ల్‌ను అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో పోలీసులు టిప్పర్ లారీని స్వాధీనం చేసు కుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో చెన్నారావుపేట గ్రామం, మండలానికి చెందిన జంగిలి శ్రీను, 39 సంవత్సరాలు, టిప్పర్ డ్రైవర్‌గా గుర్తించారు. అలాగే వరం గల్‌లోని ఓ సిటీకి చెందిన పెండ్యాల భిక్షపతి, 48 సంవ త్సరాలు, టిప్పర్ యజమానిగా గుర్తించారు. వీరిద్దరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనం ఏపీ 39 టీఎన్ 8388 నంబర్ గల టిప్పర్ లారీగా పేర్కొన్నారు. ఘటనా స్థలంలో మధ్యవర్తుల సమక్షంలో నిందితుడి వాంగ్మూలం, స్వాధీనం పంచనామా నిర్వహించి వాహనాన్ని సీజ్ చేశారు. అనంతరం డ్రైవర్‌తో పాటు టిప్పర్ లారీని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించి చట్టపరమైన తదుపరి చర్యలు చేపట్టారు. ప్రభుత్వ అనుమ తులు లేకుండా అక్రమంగా మట్టి, గ్రావెల్ తవ్వకాలు, రవాణాకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హసన్‌పర్తి పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ హెచ్చరించారు. అక్రమ మైనింగ్, ఖనిజాల అక్రమ రవాణాపై పోలీసులు నిరంతరం నిఘా కొనసా గిస్తారని ఆయన తెలిపారు.

## ప్రధానమంత్రిగా 25 వసంతాల

# ప్రజా సేవను పూర్తి

**విజయవాడ, సెప్టెంబర్ 18, (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధాన మంత్రిగా 25 వసంతాల ప్రజా సేవను పూర్తి చేసుకున్నారని బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ అన్నారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, వివిధ సేవా కార్యక్రమా లను పెద్ద ఎత్తున చేపడుతున్నామని చెప్పారు. సమాజ సేవలో నిమగ్నమై పనిచేస్తున్న టీచర్లు, అంగన్వాడీ వర్కర్లు, శానిటరీ వర్కర్లు తదితరులను సన్మానించి వారి సేవలకు గుర్తింపు, గౌరవం కల్పిస్తామన్నారు. యువతలోని సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు 'ఇన్నోవేషన్ ఛాలెం జ్' నిర్వహించి, కొత్త ఆవిష్కరణలు చేస్తున్న యువతకు ప్రోత్సాహం అందించ నున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో చిత్రలేఖ నం, ఎలక్యూషన్ వంటి పోటీలు నిర్వహించేలా కార్యక్రమా లను రూపొందించామని మాధవ్ తెలిపారు. మొత్తం13 రకాల కార్యక్రమాలను నెల రోజుల పాటు నిర్వహించ నున్నట్లు చెప్పారు. అక్టోబర్ 17న ఢిల్లీలో దేశ వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా భారీ కార్యక్రమం నిర్వహిం చేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. దేశ వ్యాప్తంగా 'ఆశీర్వాద దీపం' కార్యక్రమాన్ని ప్రజలు స్వచ్ఛందంగా నిర్వహించారని తెలిపారు. మోదీ ప్రజా సేవకు గుర్తింపుగా, ఆయనకు భగవంతుడి ఆశీస్సులు లభించి ఆయురారోగ్యా లతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలు ఇళ్ల ముందు దీపాలు వెలిగించారని మాధవ్ అన్నారు. 'సేవా సంకల్ప్ అభియాన్ పార్టీకి సంబంధించిన కార్యక్రమం కాదని.. ప్రజలందరికీ సంబంధించిన కార్యక్రమం' అని స్పష్టం చేశారు. మోదీ కుటు ంబ సభ్యులు, ప్రజలు, యువత, సేవా సంస్థలు ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని పీవీఎన్ మాధవ్ కోరారు.

# యువతిని నిర్బంధించి..
# అత్యాచారం..!?

**- ఇద్దరు రైల్వే పోలీసులతో సహా ఆరుగురు అత్యాచారం..?**

**బెంగళూరు :**

కుటుంబంతో గొడవ వల్ల ఒక యువతి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ఆమెను కొందరు వ్యక్తులు నిర్బంధించారు. ఇద్దరు రైల్వే పోలీసులతో సహా ఆరుగురు ఆ యువతిపై అత్యాచారానికి పాల్పడ్డారు. అత్యవసర సహాయ నంబర్‌ను ఆమె సంప్రదించడంతో మహిళా పోలీసులు రక్షించారు. కర్ణాటకలోని యాద్గిర్‌లో ఈ దారుణం జరిగింది. బెంగళూరుకు చెందిన 22 ఏళ్ల యువతి కుటుంబ సమస్యల కారణంగా ఇంటిని వీడింది. రైలులో ప్రయాణించిన ఆమె తెల్లవారుజామున యాద్గిర్ చేరుకున్నది. రైల్వే స్టేషన్‌లో ఒకచోట కూర్చొని ఉన్నది.కాగా, ఆ యువతితో కలిసి రైలులో ప్రయాణించిన మల్లు అలియాస్ మల్లప్ప అనే వ్యక్తి ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నాడు. సహాయం చేస్తానని నమ్మించి రైల్వే స్టేషన్ సమీపంలోని ఒక రూమ్‌కు తీసుకెళ్లాడు. ఆ యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె తీవ్రంగా ప్రతిఘటించగా పెళ్లి చేసుకుంటానని చెప్పి లొంగదీసుకున్నాడు. మరునాడు రైల్వే పోలీస్ శరణప్ప, మరో పోలీస్ సిబ్బంది ఆ రూమ్‌కు వచ్చారు. ఆ యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డారు. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమెను బెదిరించారు. అక్కడే ఉండాలని ఆదేశించారు.ఆ మరుసటి రోజు ఆ యువతిని వేర్వేరు ప్రాంతాలకు తరలించారు. అక్కడ మహేష్, ఆకాష్ అలియాస్ పప్పు, హర్ష అలి యాస్ సుధాకర్ అనే ముగ్గురు యువకులు కలిసి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. కొన్ని రోజుల పాటు రూమ్‌లో బంధీగా ఉన్న ఆ యువతి చివరకు యాద్గిర్ మహిళా పోలీస్ స్టేషన్ అత్యవసర సహాయ నంబర్‌ను సంప్రదించింది. తన దుస్థితిని వారికి వివరించింది.



కాగా, యాద్గిర్ మహిళా పోలీసులు వెంటనే స్పందించారు. ఆ యువతిని ఎక్కడ బంధించి ఉంచారో అన్నది తెలుసుకున్నారు. అక్కడకు వెళ్లి ఆమెను రక్షించారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా ఇద్దరు రైల్వే పోలీసులతో సహా ఆరుగురు నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న ఆరుగురు నిందితుల కోసం వెతుకుతున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.




## ఉద్యోగుల సమస్యలపై మంత్రి అనగాని హామీ

**అమరావతి, సెప్టెంబర్ 18, (జై భీమ్ న్యూస్)**

రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించారు. వీఆర్వోలు, వీఆర్‌ఏలు, సర్వేయర్ల సమస్యల పరిష్కారానికి త్వరలోనే ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల నేతలతో చర్చించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు.. వారి డిమాండ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని మంత్రి వెల్లడించారు. వీఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేయడంతో పాటు గతంలో నిలిపివేసిన డీఏలను తిరిగి కొనసాగించాలని రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ రవీంద్రరాజు మంత్రిని కోరారు. సర్వేయర్ల పే స్కేల్ పెంచాలని, వారికి డైలీ, ట్రావెల్ అలవెన్స్ సౌకర్యాలు కల్పించాలని ఉద్యోగ సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఇప్పటికే వీఆర్‌ఏలు ఉద్యమం చేపట్టారని.. సర్వేయర్లు సహాయ నిరాకరణకు సిద్ధమవుతూ నోటీసులు ఇచ్చారని రవీంద్రరాజు తెలిపారు. వీఆర్వోలు కూడా ఉద్యమానికి సిద్ధమవుతున్నారని వెల్లడించారు. సమస్యలు మరింత తీవ్రం కాకముందే ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారం చూపాలని జేఏసీ నేతలు మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి అనగాని.. ఉద్యోగ సంఘాలతో చర్చించిన అనంతరం డిమాండ్లపై త్వరలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎండీఎల్‌తో ఏపీ సర్కార్ ఎంవోయూ

**అమరావతి: సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**



ఏపీలోని దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటు కానుంది. ఈ మేరకు ఎండీఎల్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఈ ఎంవోయూ చేసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రూ.15,000 కోట్ల పెట్టుబడితో 45 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏడాదికి 12 లక్షల టన్నుల నౌకల నిర్మాణ సామర్థ్యాన్ని ఈ గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ కలిగి ఉంది. కాగా, సీఎం చంద్రబాబు అధ్యక్షతన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మొత్తం 29 పారిశ్రామిక ప్రాజెక్టులకు సంబంధించిన పెట్టుబడులపై సీఎం చర్చించారు. దాదాపు రూ.22 వేల కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించిన ప్రాజెక్టులపై ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి. తద్వారా దాదాపు 20 వేల మందికి ఉద్యోగాలను కల్పించనున్నారు. ఇప్పటివరకు జరిగిన 20 ఎస్ఐపీబీ సమావేశాల్లో 359 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. రూ.13.84 లక్షల కోట్ల పెట్టుబడులు, 10.59 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాశ్, పి.నారాయణ, కందుల దుర్గేశ్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్ రెడ్డి, సీఎస్ సాయిప్రసాద్, పరిశ్రమలు, ఐటీ, ఐ అండ్ ఐ శాఖల కార్యదర్శులు హాజరయ్యారు.

## ఈగల్ టీమ్ పటిష్ఠ నిఘాతోనే క్రైమ్ రేట్ తగ్గింది

**- హోం మంత్రి అనిత**

**అమరావతి, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**



ఈగల్ ప్రధాన కార్యాలయంలో ‘2026-2029 మాదక ద్రవ్యాల నియంత్రణ విజన్ డాక్యుమెంట్’ అమలుపై హోం మంత్రి వంగలపూడి అనిత ఈరోజు(శుక్రవారం) సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల ఈగల్ టీమ్స్‌తో జూమ్ కాల్ ద్వారా సమీక్షించారు. గంజాయి నిర్మూలనలో పురోగతి, భవిష్యత్ కార్యాచరణను అనితకు ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ వివరించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ.. భావితరాల బంగారు భవిష్యత్తు కోసమే సీఎం చంద్ర బాబు ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. గంజాయి విక్రయాలు, వినియోగంపై సమాచారం ఇచ్చేందుకు ‘బ్రేక్ ద సైలెన్స్’ పేరిట 1972 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఏపీవ్యాప్తంగా 900 గంజాయి హాట్‌స్పాట్లను జియో ట్యాగింగ్ నిఘాతో గత 4 నెలల్లోనే 20 వేలకు పైగా కేసులు నమోదు అయినట్లు హోం మంత్రి వెల్లడించారు. ఈగల్ టీమ్ పటిష్ఠ నిఘాతోనే రాష్ట్రంలో క్రైమ్ రేట్ 14 శాతం తగ్గిందని అనిత పేర్కొన్నారు.

## నాలుగు పిల్లలకు జన్మనిచ్చిన చీతా..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**



కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్ట్ చీతాలో కీలక ఘటన చోటు చేసుకుంది. కూనో నేషనల్ పార్క్ పరిధిలోని ఒక చీతా.. నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తెలిపారు. అది కూడా ప్రాజెక్ట్ చీతా ప్రారంభమైన నాలుగేళ్ల తర్వాత ఈ విషయం వెలుగు చూడటం విశేషం. కేజీపీ 12 అనే చీతా పిల్లలకు జన్మనిచ్చిందని తెలిపారు.ప్రస్తుతం తల్లి చీతా, నాలుగు పిల్లలు సురక్షితంగా ఉన్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇక్కడ అసలైన విశేషం.. చీతా నాలుగు పిల్లలకు జన్మనివ్వడమే కాదు. ఆ జన్మనిచ్చిన తల్లి చీతా కూడా ఇండియాలోనే పుట్టడం మరో విశేషం. దేశంలో అంతరించిపోయిన చీతాలను తిరిగి తెచ్చే ఉద్దేశంతో నాలుగేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ చీతా ప్రారంభించిన సంగతి తెలిసిందే. నమీబియా సహా ఆఫ్రికా దేశాల నుంచి చీతాలను ఇండియా తీసుకొచ్చారు. ఇక్కడ వాటి సంతతిని వృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది.ఈ నేపథ్యంలో నాలుగేళ్ల క్రితం మోదీ పుట్టిన రోజు (సెప్టెంబర్ 17)న మధ్యప్రదేశ్‌లోని కూనో నేషనల్ పార్కులో చీతాల్ని ప్రవేశపెట్టారు. అప్పటినుంచి చీతాలు అక్కడ వృద్ధి చెందుతున్నాయి. కొన్ని చీతాలు పిల్లలకు జన్మనిచ్చాయి. మధ్యలో కొన్ని చీతాలు మరణించాయి. దీంతో ఈ ప్రాజెక్టు సక్సెస్ అవుతుందా అనే సందేహాలు వెల్లువెత్తాయి. కానీ, ఇండియాలో జన్మించిన చీతానే ఇప్పుడు మళ్లీ నాలుగు చీతా పిల్లలకు జన్మనివ్వడం విశేషం. దీంతో ఈ ప్రాజెక్టు విజయవంతంగా కొనసాగుతోందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. తాజాగా జన్మించిన నాలుగు పిల్లలకు సంబంధించిన వీడియోను కేంద్ర మంత్రి షేర్ చేశారు.

## విమానయాన ఖర్చులపై వైసీపీ దుష్ప్రచారం..!



**అమరావతి: సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విమానయాన ఖర్చులపై వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశాయి. పవన్ కల్యాణ్, నారా లోకేశ్ అధికారిక పర్యటనలకు ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అధికారులు తెలిపారు. బడ్జెట్ మొత్తం సీఎం పర్యటనలకే ఖర్చు చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో ప్రమోట్ చేస్తుండడాన్ని ప్రభుత్వ వర్గాలు తప్పుపట్టాయి.గవర్నర్, కేంద్ర మంత్రుల పర్యటనలకు సంబంధించిన హెలికాప్టర్ సేవలు, గిరిజన ప్రాంతాల్లో ఎయిర్ అంబులెన్స్ సేవలు కూడా ఈ ఖాతా పరిధిలోనే ఉంటాయని వివరించాయి. అలాగే నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రికులను తరలించేందుకు ప్రత్యేక విమానాలకు అయిన ఖర్చులు కూడా ఇందులో ఉన్నాయని పేర్కొన్నాయి. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగానే సీఎం చంద్రబాబు తరచూ జిల్లాల పర్యటనలు చేస్తున్నారని ప్రభుత్వం తెలిపింది. ‘పేదల సేవలో’, ‘స్వ చ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర’, ‘మీ భూమి--మీ హక్కు’, ‘సంజీవని’ వంటి కార్యక్రమాల ద్వారా ప్రతి నెలా క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తున్నారని పేర్కొంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.54.63 కోట్లు కేటాయించగా.. తొలి రెండు త్రైమాసికాలకు రూ.30.95 కోట్లు మాత్రమే విడుదలైనట్లు అధికారులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల పర్యటనలకు విమానయాన సేవల కోసం భారీగా ఖర్చు చేశారని కూటమి ప్రభుత్వం లెక్కలను విడుదల చేసింది. 2021-22 నుంచి 2023-24 వరకు ఏటా రూ.55 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు పేర్కొంది. కోవిడ్ ఆంక్షలు ఉన్న 2020-21లోనూ సుమారు రూ.30 కోట్లు విమానయాన ఖర్చుల కోసం వినియోగించారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.గత ప్రభుత్వ హయాంలో ఎగ్ పఫ్స్, సమోసాలు, ఇంటి భద్రత పేరుతో గ్రిల్స్ ఏర్పాటుకు కూడా ప్రజాధనం ఖర్చు చేశారని కూటమి నేతలు విమర్శించారు. తమ ప్రభుత్వం రెండేళ్లలో రూ.1.5 లక్షల కోట్లకు పైగా సంక్షేమంపై ఖర్చు చేసిందని పేర్కొంటూ.. వైసీపీ దుష్ప్రచారాన్ని మానుకోవాలని సూచించారు. దుష్ప్రచారమే పునాదిగా రాజకీయాలు చేస్తే ప్రజల్లో ఆదరణ కోల్పోతారని వైసీపీని కూటమి నేతలు హెచ్చరించారు.

## సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో కీలక మలుపు..!

**విజయవాడ, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో కీలక నిందితుడు సురేశ్‌కు కోర్టు సెప్టెంబర్ 24వ తేదీ వరకు రిమాండ్ విధించింది. దీంతో సురేశ్‌ను నూజివీడు జైలుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు తరలించారు. ఈ కేసులో సురేశ్ ఏ4 నిందితుడిగా ఉన్నారు. సురేశ్ రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన అంశాలను సిట్ అధికారులు పొందుపరిచారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సాయికృష్ణ చనిపోలేదని రిమాండ్ రిపోర్టులో సిట్ స్పష్టం చేసింది. ఆ పోలీస్ స్టేషన్‌లో సాయికృష్ణను సీఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, నాని దారుణంగా కొట్టారు. దీంతో తీవ్ర గాయాల పాలైన సాయికృష్ణను సీఐ నాగరాజు ఆదేశాలతో రాణిగారి తోటలోని పాత భవనానికి తరలించారు.ఈ ఏడాది మే12వ తేదీన సీఐ నాగరాజును కలవడానికి సురేశ్.. రాణిగారి తోటలోని ఆ భవనానికి వెళ్లాడు. అక్కడ సాయి కృష్ణను సురేశ్ చూశాడు. అత్యంత దయనీయ స్థితిలో సాయికృష్ణ ఉన్నాడు. తనను చంపడానికే ఇలా కొడుతున్నారంటూ సురేశ్‌కు సాయికృష్ణ స్వయంగా చెప్పాడు.సురేశ్‌తో మాట్లాడుతూనే సాయికృష్ణ స్పృహ తప్పి పడిపోయి మరణించాడు. దీంతో అదే రోజు (12-05-2026) అర్ధరాత్రి సాయికృష్ణ మృతదేహాన్ని దుప్పటిలో చుట్టి మోటార్ సైకిల్‌పై తరలించారు. స్వర్గపురిలో సాయికృష్ణ మృతదేహాన్ని సీఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ అశోక్, సురేశ్ కలిసి దహనం చేశారు. మృతదేహం పూర్తిగా కాలిపోయే వరకు సురేశ్, అశోక్, సీఐ నాగరాజు స్వర్గపురిలోనే ఉన్నారు. 18వ తేదీన స్వర్గపురికి సురేశ్ వెళ్లి సాయికృష్ణ మృతదేహానికి సంబంధించిన ఆనవాళ్లు ఉన్నాయా? అని పరిశీలించి వచ్చాడు. A1 సీఐ నాగరాజుకు A4 సురేశ్ అత్యంత సన్నిహితుడుగా ఉన్నాడు. కృష్ణలంక సీఐ నాగరాజుతో కలిసి సురేశ్ నైట్ రౌండ్స్‌కు వెళ్లేవాడు. 7-05-2026వ తేదీన సాయికృష్ణను సీఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, నాని విచారించడం సురేశ్ చూశాడు. సీఐ నాగరాజు ఆదేశాలతోనే సాయికృష్ణ కస్టడీలో ఉన్నప్పుడు తీసిన ఫోటోలను హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ సెల్ ఫోన్ నుంచి తొలగించారు. సాయికృష్ణను పోలీసుస్టేషన్‌లో ఉంచితే అనుమానం వస్తుందని సీఐ నాగరాజు రాణిగారితోటలో ఒక ప్రైవేట్ పాడుబడ్డ భవనానికి తరలించారు.



## కేసీ కెనాల్ వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

**కర్నూల్, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని కేసీ కెనాల్ వద్ద రెండు ఘాట్‌లలో వినాయక నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశామని.. భక్తులకు అనుకూలమైన ప్రదేశంలో నిమజ్జనం చేయాలని మంత్రి టీజీ భరత్ సూచించారు.గణేశ్ ఉత్సవ కేంద్ర సమితి నిర్ణయం మేరకు కేసీ కెనాల్ వద్ద నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేశామని మంత్రి భరత్ అన్నారు. నన్నూరు టోల్‌గేట్ వద్ద హంద్రీనీవాతో పాటు వినాయక ఘాట్ వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. కేసీ కెనాల్‌లో నీటి ఎద్దడి ఉన్న కారణంగా.. కెనాల్‌కు రెండు వైపులా గోడలు నిర్మించి ట్యాంక్ తరహాలో నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. పంప్‌హౌస్ నుంచి ప్రతిరోజూ వృథాగా పోతున్న 20 లక్షల లీటర్ల నీటిని వినాయక ఘాట్ వద్ద నిల్వ చేస్తున్నామని ఆయన తెలిపారు.పెద్ద విగ్రహాలను హంద్రీనీవాలో నిమజ్జనం చేసేందుకు నీటి ప్రవాహం అనుకూలంగా ఉందని మంత్రి వెల్లడించారు. హంద్రీనీవాలో ఇప్పటికే 350కి పైగా విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ నేపథ్యంలో భక్తులు తమకు అనుకూలమైన ప్రాంతంలో గణేష్ నిమజ్జనం చేసుకోవచ్చని అన్నారు. ఇరిగేషన్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో నిమజ్జనానికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. వినాయక నిమజ్జన కార్యక్రమం సక్రమంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని టీజీ భరత్ విజ్ఞప్తి చేశారు.

## ప్రకృతి విపత్తులపై వైసీపీ రాజకీయాలు మానుకోవాలి

**- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి**

**అమరావతి, సెప్టెంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

ఎల్‌నినో ప్రభావం.. సాగు-తాగునీటి పరిస్థితులపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి.. ప్రకృతి విపత్తుల వంటి అంశాలపై వైసీపీ రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం నెలల ముందే అప్రమత్తమైందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో సాగు.. తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా గండికోట, కడప ప్రాజెక్టులకు నీటిని అందించడంతో పాటు హంద్రీ-నీవా ద్వారా మూడు జిల్లాలకు సాగు, తాగునీటి అవసరాలను తీర్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. పట్టిసీమ, పురుషోత్తపట్నం ప్రాజెక్టుల ద్వారా గోదావరి జలాలను కూడా సమర్థంగా వినియోగించుకున్నామని భూమిరెడ్డి వివరించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో పంటలపై ఒత్తిడి నెలకొన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా చర్యలు తీసుకుంటోందని తాజా ప్రభుత్వ సమీక్షల్లోనూ అధికారులు పేర్కొన్నారు.ప్రకాశం మెట్ట ప్రాంతాల రైతుల చిరకాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి కృష్ణా జలాలను అందించామని భూమిరెడ్డి తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై నిర్లక్ష్యం జరిగిందని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం మళ్లీ బిందు సేద్యానికి ప్రాధాన్యం ఇస్తోందని, చిన్న రైతులకు 100 శాతం రాయితీ కల్పిస్తున్నామని చెప్పారు. హంద్రీ-నీవా ఆధునికీకరణకు రూ.3,500 కోట్లను కేటాయించి కుప్పం చివరి ఆయకట్టు వరకూ సాగునీరు అందించే దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రకృతి పరిస్థితులను రాజకీయ కోణంలో చూడకుండా రైతులకు ఉపయోగపడే సూచనలు ఇవ్వాలని, ప్రజల్లో అనవసరమైన అభద్రతాభావాన్ని సృష్టించే ప్రయత్నాలు చేయవద్దని రాంగోపాల్‌రెడ్డి సూచించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా
శనివారం 19- 09- 2026
www.jaibheemtv.com


# దాతృత్వం చాటుకున్న దాతలు

- ఒక ఎంబిబిఎస్ సీటు కోసం మొదలైన ప్రయత్నం...
- డా. బరిగెల శివ స్పందించడంతో అకిరా ఎంబీబీఎస్ కలకు సమాజం అండ
- ఒక్క పిలుపుతో కావలసిన ఫీజుల నిధులు సమకూర్చబడినాయి.
- అకిరా ఫీజు కొరకు సహాయపడిన దాతలు అందరికీ ధన్యవాదాలు.
- పేద బిడ్డలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.
- సమాజంలో నిష్పక్షపాతంగా సేవ చేయగల గొప్ప మనస్కులు ఉన్నారు.



డా. బరిగెల శివ
జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్
ప్రజాదరణ పార్టీ వ్యవస్థాపకులు

**వర్ధన్నపేట జై భీమ్ న్యూస్:-**

ఒక పేద కుటుంబానికి చెందిన విద్యా ర్థినికి ఎంబిబిఎస్ సీటు రావడం ఎంతో గొప్ప విషయం. అయితే ఆ సీటును నిలబెట్టుకుని చదువును కొన సాగించేందుకు అవసరమైన ఆర్థిక స్థోమత లేక పోతే, ఎన్నో కలలతో ముందుకు సాగుతున్న విద్యార్థి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. అలాంటి పరిస్థి తిలో ఉన్న వర్ధన్నపేట మండలా నికి చెందిన కొండేటి అకిరా అనే విద్యార్థిని ఎంబి బిఎస్ చదువు కొనసాగించేందుకు ప్రారంభమైన ఒ క ప్రయత్నం, చివరకు అనేకమంది హృద యాలను కదిలించింది. ఈ నెల 17వ తేదీన తుమ్మల శ్రీధర్ అకిరా పరిస్థితి గురించి నాకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అమ్మా యికి ఎంబిబిఎస్ సీటు వచ్చినప్పటికీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును కొనసాగించడం కష్టంగా మారిన విషయం తెలుసుకున్న వెంటనే నేను అకిరాతో మాట్లాడి ఆమె పరిస్థితిని పూర్తిగా తెలుసు కున్నాను. జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డా. బరిగెల శివ స్పందించడంతో అకిరా పరిస్థి తిని ప్రజల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం ప్రారంభ మైంది. ఆమె ఎంబిబిఎస్ చదువుకు సంబంధించి న వివరాలు, ఫొటోలు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఫోన్‌పే, గూగుల్‌పే తదితర సమాచారాన్ని సేకరి ంచి జై భీమ్ టీవీ కార్యాలయంలో ప్రత్యేకంగా సమాచారాన్ని సిద్ధం చేశాను. అనంతరం నాకు పరిచయం ఉన్న అధికారులు,ఐఏఎస్ ఐపీఎస్, అధికారు లు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయ కులు, మేధావులు, విద్యావంతులు, సామాజి క సేవకులు తదితరులకు వ్యక్తిగతంగా ఈ విష యాన్ని తెలియజేసి అకిరాకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశాను.

నా లక్ష్యం ఒక్కటే – ఒక దళిత మాదిగ బిడ్డకు వచ్చిన ఎంబిబిఎస్ సీటు ఆర్థిక సమస్యల కారణం గా చేజారిపోకూడదు. సమయానికి సహాయం అందకపోతే అకిరా ఎంబి బిఎస్ సీటు కోల్పోయే పరిస్థితి ఉండేది. అందుకే ఆమె చదువు కొనసా గించేందుకు సాధ్యమైన ప్రతి మార్గంలో సహాయం అం దేలా నా వంతు ప్రయత్నం చేశాను.

నేను చేసిన విజ్ఞప్తికి ప్రజల నుంచి అనూ హ్య మైన స్పందన వచ్చింది. ఎవరో రూ.200 పంపిం చారు. మరెవరో తమకు సాధ్యమై నంత మొత్తాన్ని పంపించారు. ఇంకొందరు స్వయంగా కలిసి రూ. 20 వేలు, రూ.30 వేలు, రూ.50 వేలు, రూ.1 లక్ష వరకు ఆర్థి క సహాయం అందించారు. రూ. 25 వేల నుంచి రూ.లక్ష వరకు సహాయం చేసేం దుకు ముందుకు వచ్చిన అనేకమంది దాతలు ఉన్నారు. మరికొందరు నాకు ఫోన్ చేసి, "అకిరా ఎంబీబీఎస్ చదువుకు అవసరమై నంత మొత్తాన్ని కూడా మేము సమకూ ర్చేందుకు సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు.

ఇప్పటివరకు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా సుమా రు రూ.47,000 అందాయి. అదనంగా పలువురు వ్యక్తిగతంగా కూడా అకిరాకు ఆర్థిక సహాయం అందించారు. చిన్న సహాయం అయినా, పెద్ద సహాయం అయినా–అది అకిరా భవిష్యత్తు కోసం చేసిన గొప్ప సహకారమే.

కిరా విషయంలో ప్రభుత్వ స్థాయిలో కూడా సహాయం అందేలా ప్రయత్నాలు జరిగాయి. ఆరో గ్య శాఖ మంత్రి కార్యాలయాన్ని సంప్రదించగా వారు స్పందించి సహకారం అందించేందుకు భరోసా ఇచ్చారు. అలాగే అకిరాకు ఎంబీబీఎస్ సీటు వచ్చిన కాలేజీ యాజమాన్యంతో కూడా సం ప్రదింపులు జరి గాయి. రాజేశ్వరరావుతో మాట్లా డటం జరిగింది. ఆరోగ్య శాఖ మంత్రి కార్యాల యం నుంచి సమాచారం అందిన వెంటనే విద్యా ర్థినికి అవసరమైన సహకారం అందించే దుకు కాలేజీ యాజమాన్యం కూడా సానుకూ లంగా స్పందించినట్లు తెలిపారు.

**ఈ ప్రయత్నం వెనుక ఉన్నది ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనం కాదు–మానవత్వం మాత్రమే.**

నాకు ఎవరైనా సమస్య చెప్పినప్పుడు వారు ఏ కులానికి చెందినవారు, ఏ మతానికి చెందినవా రు, ఏ ప్రాంతానికి చెందినవారు అనే విషయాన్ని నేను చూడను. సమస్య నిజమైన దా? సహాయం అవసరమా? నా వల్ల ఏమై నా చేయగలనా? అన్నదే నేను ఆలోచిస్తాను.

అవసరమైతే నా దగ్గర ఉన్న విలువైన వస్తు వులను తాకట్టు పెట్టి అయినా సాయం చేయాలనే మనస్తత్వం నాది. ఎవరి దగ్గరైనా వ్యక్తిగత ప్రయో జనం కోసం చేయి చాచి అడిగి, దానిని నా ప్ర యోజనంగా మార్చుకో వాలనే ఆలోచన నాకు లేదు. గతంలో నేను ఎన్నికల్లో పోటీ చేసిన సం దర్భాల్లో కూడా నాకు అనేక ఆర్థిక ఆఫర్లు వచ్చి నప్పటికీ వాటిని స్వీకరించలేదు. జై భీమ్ టీవీ, జై భీమ్ దినపత్రిక ద్వారా ప్రజల సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడం, సాధ్యమైనంత వరకు ప్రజలకు ఉపయోగపడటం నా లక్ష్యంగా కొన సాగుతోంది. అకిరా విషయంలో మొదట నాకు సమాచారం అందించిన తు మ్మల శ్రీధర్‌కు ప్ర త్యేక కృతజ్ఞతలు. అలాగే నేను చేసిన విజ్ఞప్తికి స్పందించి అకిరాకు ఆర్థికంగా, మానసికంగా అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. రూ.200 పంపించిన వ్యక్తి నుంచి రూ.1 లక్ష అందించిన వ్యక్తి వరకు–ప్రతి ఒక్కరి సహాయం సమానంగా విలువైనదే. ఎందు కంటే ఆ సహాయం వెనుక ఉన్నది కేవలం డబ్బు కాదు... ఒక విద్యార్థిని డాక్టర్‌గా చూడాలనే ఆశ, ఒక కుటుంబం భవిష్యత్తు బాగుండాలనే ఆకాంక్ష, ఒక పేద బిడ్డ కల నెరవేరాలనే మానవత్వం.

**ఒక విద్యార్థికి ఎంబిబిఎస్ సీటు రావడం ఆమె ప్రతిభకు నిదర్శనం. ఆ సీటు ఆర్థిక సమస్యల కారణంగా కోల్పోకుండా చూడటం సమాజం బాధ్యత.**

ఒక బిడ్డ చదువుకు ఇచ్చే సహాయం కేవలం ఆ బిడ్డ జీవితాన్ని మాత్రమే మార్చదు. ఆ కుటుంబ భవిష్యత్తును మార్చుతుంది. ఆ బిడ్డ రేపు ఒక డాక్టర్‌గా మారితే, సమాజానికి సేవ చేసే అవకా శం కలుగుతుంది. అందుకే ఇలాంటి పేద, ప్రతిభా వంతులైన విద్యార్థుల చదువుకు ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమై నంత వరకు అండగా నిలవాలని మనస్ఫూ ర్తిగా కోరుతున్నాను. అకిరా విషయంలో నేను చేసిన ప్రయత్నానికి స్పందించి ముందుకు వచ్చిన వర్ధన్నపేట ప్రజలకు, వరంగల్ జిల్లాలోని దాతలకు, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి స్పందిం చిన ప్రతి ఒక్కరికీ, అధికా రులు, ప్రజాప్రతినిధు లు, మేధావులు, విద్యా వంతులు, సామాజిక సేవకులు మరియు ప్రతి దాతకు హృదయపూర్వక ధన్యవాదాలు.

**అకిరా ఎంబీబీఎస్ చదువు కొనసాగించాలి.**
**అకిరా డాక్టర్ కావాలి.**
**ఆమె కల నెరవేరాలి.**
**ఆమె విజయమే మనందరి విజయం.**


## ఆ రోజుల్లో చిరంజీవి గారూ నేనూ మారువేషంలో బయటకెళ్లే వాళ్లం..?


**జై భీమ్ న్యూస్, సినిమా :**

మామ మామ మామా మామా.. ఏమె ఏమె భామా, ఎంత ఘాటు ప్రేమయో.. ఈ పాటలు వింటే చిరంజీవి, రోజా స్టెప్‌లే గుర్తొస్తాయి. వీళ్లిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమాల్లోని ఈ పాటలు నేటికీ వినిపిస్తూనే ఉంటాయి. అయితే రాజకీయంగా చిరంజీవి, రోజా, బాలకృష్ణ దారు లు వేరు కావచ్చు కానీ.. రోజా ఎక్కువ సినిమాలు చేసిం ది చిరంజీవి, బాలకృష్ణలతోనే. అయితే ఈ ఇద్దరితో ఉన్న అనుబంధాన్ని తాజా ఇంటర్వ్యూలో రోజా పంచుకున్నారు . రాజకీయాలను పక్కనపెడితే.. స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది సినీ నటి రోజా . అప్పట్లో ఆ నలుగురు అనుకున్న చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్‌ల తో స్క్రీన్ షేర్ చేసుకుంది. అందరికంటే ఎక్కువగా బాల కృష్ణతో సినిమాలు చేయగా.. చిరంజీవితో ముఠామేస్త్రి, బిగ్ బాస్ వంటి సినిమాల్లో నటించి మెప్పించింది. వీళ్లి కాంబినేషన్‌లో వచ్చిన పాటలైతే అప్పట్లో పెద్ద సంచల నమే. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎంత బాగా వర్కౌట్ అయ్యేదంటే.. ముఠామేస్త్రిలోని 'ఎంత ఘాటు ప్రేమయో' పాట చూస్తే మీకే అర్థమైపోయింది. అయితే ఆ సాంగ్ వెనుక ఉన్న కథ.. అలాగే రోజా చిరంజీవిగారితో కలిసి మారువేషంలో బిర్యానీ తినడానికి వెళ్లడం.. వాళ్లతో చి రంజీవి భార్య సురేఖ కూడా రావడం.. ఈ ముగ్గురి మ ధ్య జరిగిన ఆసక్తికరమైన చర్చల్ని తాజా ఇంటర్వ్యూలో రోజా చెప్పింది. ఇండస్ట్రీలో పోటీ అనేది ఉంటుంది. నాకు పోటీ అంటే మీనా. ఎందుకంటే ఆ టైమ్‌లో నేనూ మీనా ఎక్కువ సినిమాలు చేసేవాళ్లం. తెలుగు, తమిళ్, కన్నడలో మేమిద్దరే ఉండేవాళ్లం. రంభ మాకు జూనియర్ అయితే.. రమ్యకృష్ణ, నగ్మాలు మాకు సీనియర్స్. మధ్యలో నేను, మీనా ఉండేవాళ్లం. కాబట్టి.. ఆమెనా? నేనా? అని ఆలోచించే వారు.. లేదంటే ఇద్దర్నీ పెట్టేసేవారు. ఆన్ స్క్రీన్‌లో మా మధ్య కాంపిటేషన్ ఉండేది. బట్ ఆఫ్ స్క్రీన్‌లో మాత్రం మేమిద్దరం ఫ్రెండ్స్. ఆరోజుల్లో చిరంజీవి గారు, నేనూ మారువేషం వెళ్లి బిర్యానీ తినేవాళ్లం. బయట చూస్తే గుర్తుపట్టేస్తారని మొహాలు కనిపించకుండా వెళ్లే వాళ్లం. హైదరాబాద్‌లో ఖైరతాబాద్‌లో చాలా పాతకాలం నాటి ఫేమస్ బిర్యానీ ఉండేది. నేను చిరంజీవి గారు, సురేఖ గారూ.. ఎక్కడికి వెళ్లినా మేం ముగ్గురం వెళ్లేవా ళ్లం. బిర్యానీ తినేసి వచ్చేవాళ్లం. నేను స్కార్ఫ్ కట్టుకుంటే చిరంజీవి గారు క్యాప్ పెట్టుకునేవారు. తినేటప్పుడు తెలిసిపోయేది.. ఫొటోలకోసం పోటీపడేవారు. నేను చిరం జీవిగారికంటే కూడా.. బాలకృష్ణ గారితో ఎక్కువ సిని మాలు చేశాను. చిరంజీవి గారితో మూడు సినిమాలు చేశాను. నాకు ఏ స్టార్ అయినా భయం ఉండేది కాదు. ముఠామేస్త్రి టైమ్‌లో నేను యాక్టింగ్ ఏం వద్దు వెళ్లిపోతా అని అనేదాన్ని. అప్పుడు చిరంజీవి గారు ఓ మాట అన్నారు.. నువ్వు వద్దు వద్దు అన్నావ్ కానీ.. దేవుడు నీకు బలంగా రాసేశాడు సినిమాలు చేయలని. అందుకే ఎంత బాగా చేస్తున్నావో చూడు అని అన్నారు. అప్పుడు మేం బిగ్ బాస్ సినిమాలో 'మామ మామ మామా.. ఏమె ఏమె భామా' సాంగ్ షూట్ చేస్తున్నాం. ఇద్దరం పోటీపడి చే శాం. అది చూసి ఆయన నన్ను పొగిడేవారు. అలాగే సురేఖ అక్కడ కూడా కాంప్లిమెంట్ ఇచ్చింది. చిరం జీవిగారితో పోటీ పడిచేస్తావ్ అని అనేది. ముఠామేస్త్రిలో సినిమాలో ఎంత ఘాటు ప్రేమయో సాంగ్.. 48 ఫ్రేమ్ బిట్ చూస్తే ఇద్దరం ఒకేలా చేసేవాళ్లం. కంటిన్యూగా షూట్‌లు ఉండేవి. నిద్ర కూడా ఉండటం లేదు అనేది ఉండేది కాదు. నాకు నాగార్జున సార్ అంటే చాలా ఇష్టం. ఆయన అడిగారని.. ఆయన సినిమాలోని 'ఘల్లుమంది బాసూ.. గలాసూ' స్పెషల్ సాంగ్ చేశాను. ఉదయాన్నే మళ్లీ సినిమా షూటి ంగ్‌కి వెళ్లేదాన్ని. ఎక్కడ చూసినా నా సాంగ్స్ వినిపించేవి. మనమంటే ఏంటో నిరూపించుకోవాలని కసి ఉండేది. నేను చేయని జోనర్ లేదు. టచ్ చేయని జోనర్ లేదు. అది భగవంతుడి ఆశీర్వాదం' అంటూ రోజా చెప్పుకొచ్చింది.

## నార్త్ ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తున్న 'ఇరుముడి'






**జై భీమ్ న్యూస్, సినిమా :**

బాక్సాఫీస్ వద్ద రూ. 240 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన మాస్ మహారాజా రవితేజ ఎమోషనల్ బ్లాక్‌బస్టర్ 'ఇరుముడి' నేడు నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రానికి హిందీ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ లభిస్తోంది. కేవలం యాక్షన్, కామెడీ మాత్రమే తెలిసిన నార్త్ ఆడియన్స్.. ఇందులో రవితేజ చూపిన భావోద్వేగ నటనకు మంత్రముగ్ధులవుతున్నారు. చాలా సన్నివేశాల్లో డైలాగులు లేకుండా కళ్లతోనే నవరసాలు పలికించారని, ఇది కేవలం సినిమా మాత్రమే కాదని, గుం డెల్ని తాకే ఒక అరుదైన అనుభూతి అని నెటిజన్లు ప్రశం సిస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లతో చరిత్ర సృష్టించిన మాస్ మహారాజా రవితేజ ఎమోషనల్ అండ్ డివోషనల్ బ్లాక్‌బస్టర్ 'ఇరుముడి' నేటి (సెప్టెంబర్ 18) నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో అందు బాటులోకి వచ్చింది. థియేటర్లలో ప్రేక్షకులను కంటతడి పెట్టి ంచిన ఈ చిత్రం ఈ వీకెండ్‌లో కుటుంబమంతా కలిసి వీక్షిం చేందుకు తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మల యాళ భాషల్లో ఏకకాలంలో డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చింది. కేవలం రూ. 40 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన 'ఇరుముడి', ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ. 240 కోట్లకు పైగా గ్రాస్ సాధించి రవితేజ కెరీర్‌లోనే ఆల్‌టైమ్ బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. రవితేజతో పాటు ప్రియా భవానీ శంకర్, బేబీ నక్షత్ర, సాయికుమార్, స్వాసిక తమ నటనతో ప్రాణం పోసిన ఈ చిత్రాన్ని దర్శకుడు శివ నిర్వాణ ఎమోషనల్ రైడ్‌గా తీర్చిదిద్దారు. థియేటర్లలో సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నప్పటికీ ఓటీటీ ఒప్పందం ప్రకారం నాలుగు వారాల్లోపే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌కి తీసుకువచ్చారు. థియేటర్లలో మిస్ అయిన వారితో పాటు మళ్లీ చూడాలనుకునే వారికి ఇది పర్ఫెక్ట్ వీకెండ్ ఆప్షన్‌గా మారింది. ఓటీటీ రిలీజ్ అయిన కొద్ది గంటల్లోనే ఈ చిత్ర హిందీ వెర్షన్‌కు ఉత్తరాది సినీ ప్రేమికుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. సోషల్ మీడియాలో బాలీవుడ్ నెటిజన్లు ఈ సినిమాపై ప్రత్యేక రివ్యూలు రాస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇప్పటివరకు రవితేజ అంటే భారీ యాక్షన్, ఫైట్లు, చలాకీతో కూడిన కామెడీ మాత్రమే తెలిసిన నార్త్ ఆడియన్స్‌కు ఇందులో పరిణతి చెందిన సరికొత్త నటుడు కనిపించాడని కామెంట్లు చేస్తున్నారు. సినిమాలోని ఎమోషన్స్ గుండెల్ని హత్తుకుంటూనే తీవ్రంగా కదిలిస్తున్నా యని నెటిజన్లు కొనియాడుతున్నారు. చాలా సన్నివేశాల్లో రవితేజకు సంభాషణలు కూడా అవసరం లేదని, ఆయన నిశ్శబ్దం, కళ్లలోని వేదన కథను బలంగా ముందుకు తీసుకె ళ్లాయని ప్రశంసిస్తున్నారు. శివ నిర్వాణ కథను నడిపించిన తీరు, పాత్రల మధ్య బంధాలను తీర్చిదిద్దిన విధానం, క్లైమా క్స్ సన్నివేశాలు ప్రేక్షకుల గుండెల్ని బరువెక్కిస్తున్నాయని నెటిజన్లు రాసుకొస్తున్నారు. ఈ చిత్రంలో స్వచ్ఛమైన భావో ద్వేగం, తండ్రీకూతుళ్ల గాఢమైన బంధం, త్యాగం అద్భుతంగా చూపించారని నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. కేవలం తెలుగు డబ్బింగ్ యాక్షన్ సినిమాలకే అలవాటుపడిన నార్త్ ఆడియన్స్ 'ఇరుముడి' కచ్చితంగా చూడాల్సిన అరుదైన చిత్రమని, ఇది కేవలం ఒక రవితేజ సినిమా మాత్రమే కాదని, ఒక గొప్ప అనుభూతిని మిగిల్చే చిత్రమని నెట్టింట రివ్యూలు పోస్ట్ చేస్తున్నారు. తెలుగులోనే కాకుండా హిందీ బెల్ట్‌లోనూ స్ట్రీమింగ్ మొదలైన తొలిరోజే భారీ రెస్పాన్స్ తెచ్చుకుంటున్న 'ఇరుముడి' ఓటీటీ వేదికపై రాబోయే రోజుల్లో ఇంకెన్ని రికార్డులను సృష్టిస్తుందో చూడాలి.



## 'బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్' కేటగిరీలో ఈ సినిమాలు పోటీ

**జై భీమ్ న్యూస్, సినిమా :**

ఆస్కార్–2027 అవార్డ్స్ కోసం భారత్ తరపున అధికారిక ఎంట్రీ ఖరారైంది. 'గోంధల్' అనే మరాఠీ మూవీని అధికా రికంగా ఎంపిక చేసినట్లు ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా శు క్రవారం ప్రకటించింది. వచ్చే ఏడాది జరగనున్న 99వ అకా డమీ అవార్డుల్లో 'బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్' కేటగిరీలో భారత్ తరపున ఈ సినిమా పోటీ పడనుంది. భారత్ నుంచి ఆస్కార్ ఎంట్రీ కోసం ఈసారి మొత్తం 33 సినిమాలు పరిశీ లనకు వచ్చాయి. వీటిలో హిందీ చిత్రాలు 14 ఉండగా.. మరాఠీ, తెలుగు, గుజరాతీ భాషల నుంచి నాలుగేసి సినిమా లు వచ్చాయి. తమిళం నుంచి మూడు చిత్రాలు, మలయాళం, నాగమీస్ భాషల నుంచి ఒక్కో సినిమా పోటీ పడ్డాయి. వీటితో పాటు ఓ మూకీ చిత్రాన్ని కూడా జ్యూరీ పరిశీలించింది. తెలుగు నుంచి సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన 'సింగ్ గీతం'.. రామ్ చరణ్ నటించిన 'పెద్ది'.. రవితేజ 'ఇరుముడి'.. 'ఇగ్వా' చిత్రాలు ఆస్కార్ ఎంట్రీ రేసులో నిలిచాయి. వీటిలో 'ఇగ్వా' సినిమా ఇంకా విడుదల కావాల్సి ఉంది. మరోవైపు హిందీ నుంచి '120 బహదూర్', 'బోర్డర్ 2', 'ధురంధర్', 'ధురంధర్: ది రివెంజ్', 'ఇక్కీస్', 'హనుమాన్ అంశ్' వంటి సినిమాలను కమిటీ పరిశీలించారు. చివరకు 'గోంధల్' సినిమాను భారత్ అధికారిక ఎంట్రీగా ఎంపిక చేశారు.

**గతేడాది 'హోమ్‌బౌండ్'.. ఈసారి 'గోంధల్'**

నీరజ్ ఘైవాన్ తెరకెక్కించిన 'హోమ్‌బౌండ్' భారత్ తరపున ఆస్కార్–2026 అధికారిక ఎంట్రీగా ఎంపికైంది. ఇందులో జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా ప్రధాన పాత్రల్లో నటించారు. పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్ లో స్క్రీనింగ్ చేయబడిన ఈ సినిమా.. ఆస్కార్ లాంగ్‌లిస్ట్‌లో స్థానం సంపా దించలేకపోయింది. ఇప్పుడు ఆస్కార్–2027 అవార్డ్స్ కోసం 'గోంధల్' మూవీని అఫీషియల్ ఎంట్రీగా సెలెక్ట్ చేశారు. ఈ మరాఠీ థ్రిల్లర్ మూవీ తదుపరి దశలో ఆస్కార్ నామినేషన్ సాధిస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. తెలుగు చిత్రా లు ఈసారి అఫీషియల్ ఎంట్రీకి దూరమవడంతో టాలీవుడ్ అభిమానులకు నిరాశ కలిగిస్తోంది.


## ప్రజలు ఆయన్నిఇంట్లో మనిషిలా భావించి గెలిపించారు..?

**జై భీమ్ న్యూస్, సినిమా :**

చెన్నైలో జరిగిన 'ది ప్యారడైజ్' ప్రమోషన్లలో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ తమిళనాడు సీఎం విజయ్ రాజకీయ ప్రయాణంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేవలం బాక్సాఫీస్ క్రేజ్, స్టార్‌డమ్ చూసి ప్రజలు విజయ్‌కు ఓట్లు వేయలేదని, తమ కుటుంబంలో ఒకరిగా ఆదరించి నమ్మకంతో గెలిపిం చారని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చూసిన అసెంబ్లీ వీడియోల్లో విజయ్ అదరగొడుతున్నారని, రాబోయే ఐదేళ్లు ఆయన పాలన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇలాగే కొ నసాగాలని ఆకాంక్షించారు. అలాగే దక్షిణాది సినిమాలకే 'పా న్–ఇండియా' ట్యాగ్‌ను ఎందుకు జోడిస్తున్నారో అర్థం కావ డం లేదని, ఈ లేబుల్ తనకు నచ్చదని నాని స్పష్టం చేశా రు. తనదైన నటన, స్టైల్‌తో సుమారు మూడు దశాబ్దాలుగా కోలీవుడ్ ప్రేక్షకుల్ని అలరిస్తూ వచ్చిన విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించి తొలి ప్రయత్నంలోనే తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఎంజీఆర్, జయలలిత తరహాలోనే సినీ రంగం నుంచి వచ్చి సీఎం పీఠాన్ని అధిరో హించిన నేతగా గుర్తింపు పొందారు. పాలనలో తనదైన మార్క్‌తో దూసుకుపోతున్న ఆయనపై తాజాగా టాలీవుడ్ స్టార్ నాని చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. శ్రీకా ంత్ ఓదెల దర్శకత్వంలో తాను నటించిన తాజా చిత్రం ' ది ప్యారడైజ్ ' ప్రమోషన్స్‌లో భాగంగా చెన్నై వెళ్లిన నాని అక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో సమకాలీన అంశాలపై మనసు విప్పి మాట్లాడారు. ఈ సందర్భంగా విజయ్ రాజ కీయ ప్రస్థానం, పాలనలో ఆయన మార్కుపై నాని ప్రశంసలు కురిపించారు. విజయ్ కేవలం తన వెండితెర గ్లామర్ వల్లే రాజకీయాల్లో విజయం సాధించలేదని, తమిళనాడు ప్రజలు ఆయన్ని తమ కుటుంబసభ్యుడిగా భావించడం వల్లే అఖండ విజయం సాధ్యమైందని నాని అభిప్రాయపడ్డారు. 'కేవలం ఒక పెద్ద స్టార్ అనో లేక బాక్సాఫీస్ వద్ద వందల కోట్ల వసూళ్లు సాధించే సినిమాలు చేశారనో తమిళనాడు ప్రజలు విజయ్‌కి పట్టం కట్టలేదు. దశాబ్దాలుగా ప్రజలతో ఆయన పెనవేసు కున్న బంధం ఎంతో గొప్పది. తమిళ ప్రజలు ఆయనను తమ ఇంట్లో ఒక మనిషిలా, కుటుంబ సభ్యుడిగా భావిస్తారు. ఆ నమ్మకమే ఆయన్ని ఈ స్థాయికి చేర్చింది. ఇది కేవలం స్టార్ హీరోకి దక్కిన ఫ్యాన్ బేస్ కాదు, ప్రజలకు ఆయనపై ఉన్న అచంచలమైన విశ్వాసం" అని నాని అభిప్రాయపడ్డారు. 'సోషల్ మీడియాలో విజయ్ అసెంబ్లీకి సంబంధించిన ప్రసం గాలు, క్లిప్పింగ్స్ చూశాను. సభలో ఆయన వ్యవహరిస్తున్న తీరు అద్భుతంగా ఉంది. అసెంబ్లీలో ఆయన నిజంగా అద రగొడుతున్నారు. రాబోయే కాలంలో ఆయన పాలన ఇంతే సమర్థవంతంగా సాగాలని, ప్రజలు ఆయనపై ఉంచిన నమ్మ కాన్ని పూర్తిస్థాయిలో నిలబెట్టుకోవాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నాను' అని నాని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన సమయంలోనే 'ఊహించని విజయం' అంటూ విజయ్‌కు అభినందనలు తెలిపారు.

## మందులు సక్రమంగా..
# తీసుకుంటున్నారా..?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించేందుకు క్రమం తప్పకుండా మందులు వాడుతుంటారు. అయినప్పటికీ కొందరిలో అకస్మాత్తుగా రక్తంలో చక్కెర పెరగడం కనిపిస్తుంది. మందులు సక్రమంగా తీసుకుంటున్నా ఇలా ఎందుకు జరుగుతుందనే సందేహం చాలామందికి ఉంటుంది. ఆహారపు అలవాట్లు, భోజనం చేసే సమయం, తీసుకునే ఆహారం పరిమాణం, శారీరక శ్రమ, నిద్ర, ఒత్తిడి వంటి అనేక అంశాలు రక్తంలో చక్కెరపై ప్రభావం చూపుతాయి. జ్వరం, ఇన్ఫెక్షన్ వంటి అనారోగ్య పరిస్థితుల్లో కూడా చక్కెర స్థాయిలు తాత్కాలికంగా పెరుగుతాయి. అందుకే మందులతోపాటు జీవనశైలిపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టడం అవసరమని నిపుణులు చెబుతున్నారు.



**ఆహార పదార్థాలు..**
శుద్ధి చేసిన కార్బొహైడ్రేట్లు, చక్కెర ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవడం రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతాయి. తెల్ల బియ్యం, స్వీట్లు, చక్కెర కలిగిన పానీయాలు, బేకరీ పదార్థాలను అధికంగా తీసుకోవడం ఇందుకు కారణమవుతుంది. ఆరోగ్యకరమైన ఆహారమైనా పరిమాణం ఎక్కువగా ఉంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. మందులను సూచించిన సమయానికి తీసుకోకపోవడం, మోతాదులు మర్చిపోవడం కూడా రక్తంలో చక్కెరలో హెచ్చుతగ్గులకు కారణమవుతుంది.

అలాగే బరువు పెరగడం, శారీరక శ్రమ తగ్గడం వల్ల ఇన్సులిన్ నిరోధకత పెరిగి మధుమేహ నియంత్రణ కష్టమవుతుంది. భోజనాన్ని తరచూ మానేయడం వల్ల తరువాత ఎక్కువగా తినే అవకాశం ఏర్పడి చక్కెర ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంటుంది.ాబస్త్రుభుతీ

**మానసిక సమస్యలు..**
నిరంతర ఒత్తిడి, ఆందోళన, సరైన నిద్ర లేకపోవడం కూడా రక్తంలో చక్కెర నియంత్రణను ప్రభావితం చేస్తాయి. శరీరంలో ఒత్తిడికి సంబంధించిన హార్మోన్లు పెరగడం వల్ల చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది. సాధారణంగా తెల్లవారుజామున 3 గంటల నుంచి ఉదయం 8 గంటల మధ్య శరీరంలో సహజంగా కొన్ని హార్మోన్లు విడుదల కావడం వల్ల రక్తంలో చక్కెర పెరగడాన్ని డాన్ ఫినామినన్ గా పేర్కొంటారు. జ్వరం, ఇన్ఫెక్షన్ లేదా ఇతర అనారోగ్య పరిస్థితుల్లోనూ చక్కెర పెరుగుతుంది. శారీరక కదలికలు తక్కువగా ఉండడం, అధికంగా మద్యం తీసుకోవడం కూడా మధుమేహ నియంత్రణపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. తరచూ దాహం వేయడం, ఎక్కువసార్లు మూత్రవిసర్జన, అలసట, చూపు మసకబారడం, గాయాలు ఆలస్యంగా మానడం వంటి లక్షణాలు కనిపిస్తే అప్రమత్తంగా ఉండాలి.రక్తంలో చక్కెర తరచూ లక్ష్య స్థాయికి మించి ఉంటే వైద్యులను సంప్రదించి కారణాన్ని గుర్తించాలి. మందుల మోతాదును స్వయంగా మార్చుకోవడం లేదా కొత్త మందులు ప్రారంభించడం చేయకూడదు. కార్బొహైడ్రేట్లతో పాటు ప్రోటీన్, పీచు పదార్థాలను తీసుకోవడం, భోజనం తర్వాత కొంత శారీరక చురుకుదనం పాటించడం, మందులను సూచించిన విధంగానే తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, ఒత్తిడిని నియంత్రించుకోవడం ఉపయోగకరంగా ఉంటాయి. ఇంట్లో రక్తంలో చక్కెరను పరిశీలిస్తూ ఎప్పుడు స్థాయిలు పెరుగుతున్నాయో గమనించడం కూడా ముఖ్యమే. తరచూ చక్కెర స్థాయిలు ఎక్కువగా నమోదవుతుంటే లేదా మూడు నెలల సగటు చక్కెర స్థాయి పెరుగుతుంటే వైద్యుల సలహాతో చికిత్సా ప్రణాళికను సమీక్షించుకోవాలనినిపుణులు తెలియజేస్తున్నారు.



## పనస గింజల్లో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి..

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
పనసపండు అంటే చాలామందికి ఇష్టమే ఉంటుంది. దాని తియ్యటి రుచి, ప్రత్యేకమైన వాసన ఎంతో ఆకట్టుకుంటాయి. అయితే పనసపండు తిన్న తర్వాత కొంతమంది గింజలను పడేస్తుంటారు. కానీ పనసగింజల్లో కూడా ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిలో ప్రొటీన్, ఫైబర్, ఒమేగా-3, ఒమేగా-6 వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ ఏ,సీ,ఈ,బీ విటమిన్‌లు, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, జింక్ వంటి పోషకాలు ఉంటాయి. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. పనస గింజల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. దాంతో మలబద్ధకం సమస్య తొలగిపోతుంది.పనస గింజల్లో ఫైబర్ ఎక్కువగా ఉండటంవల్ల కడుపు ఎక్కువసేపు నిండుగా ఉన్న భావన కలుగుతుంది. దాంతో తరచుగా తినాలనే కోరిక తగ్గి, బరువు నియంత్రణకు కొంత సహాయ పడుతుంది. పనస గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇందులోని మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు గుండె ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు. అలాగే పనస గింజల్లో ఐరన్ కూడా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్త కణాల తయారీకి అవసరం. విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా ఉపయోగ పడవచ్చు. మధుమేహం ఉన్నవారు పనస గింజలను ఉడికించి లేదా తక్కువ నూనెతో వండుకుని పరిమితంగా తీసుకోవచ్చు. వీటిలో ఉండే ఫైబర్ ఆహారం జీర్ణమయ్యే వేగాన్ని నెమ్మదించడంలో సహాయపడుతుంది. దాంతో భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయి ఒక్కసారిగా పెరగకుండా ఉండేందుకు కొంత ఉపయోగపడవచ్చు. అయితే పనస గింజలు మధుమేహాన్ని నయం చేస్తాయని లేదా రక్తంలో చక్కెర స్థాయిని కచ్చితంగానియంత్రిస్తాయని చెప్పలేం. మధుమేహం ఉన్న వారు తమ ఆహారంలో వీటిని చేర్చుకునే ముందు, ముఖ్యంగా మందులు వాడుతున్నట్లయితే, వైద్యుల లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.

## భారత్‌లో పెరుగుతున్న పరోక్ష ధూమపానం బాధితులు..

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
భారత్‌లో పరోక్ష ధూమపానం తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా మారుతోంది. 1990తో పోలిస్తే 2023లో ఇతరులు వదిలిన పొగను పీల్చడం వల్ల సంభవించిన మరణాలు దాదాపు 50 శాతం పెరిగినట్లు ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్‌లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. 2023లో భారత్‌లో సుమారు 3.25 లక్షల మంది పరోక్ష ధూమపానం కారణంగా మరణించినట్లు అంచనా. 1990లో ఈ సంఖ్య సుమారు 2.17 లక్షలుగా ఉంది. అంటే తాము ధూమపానం చేయకపోయినా, ఇతరుల పొగను తరచూ పీల్చే వారికి కూడా తీవ్రమైన ఆరోగ్య ముప్పు ఉందని ఈ గణాంకాలు చెబుతున్నాయి. 2023లో చైనా తర్వాత ప్రపంచంలోనే అత్యధికంగా పరోక్ష ధూమపానానికి గురైన వారి సంఖ్య భారత్‌లోనే ఉన్నట్లు నివేదిక తెలిపింది. దేశంలో సుమారు 44.4 కోట్ల మంది ఇతరులు తాగే సిగరెట్లు, బీడీలు, సిగార్లు లేదా ఇతర పొగాకు ఉత్పత్తుల నుంచి వెలువడే పొగకు గురైనట్లు అంచనా. ప్రపంచవ్యాప్తంగా 2023లో సుమారు 271 కోట్ల మంది పరోక్ష ధూమపానానికి గురయ్యారు. వీరిలో దాదాపు 76.7 కోట్ల మంది చిన్నారులు ఉన్నారు. ఇంట్లోనే కాకుండా కార్యాలయాలు, రెస్టారెంట్లు, బహిరంగ ప్రదేశాలు, ఇతరులు ధూమపానం చేసే ప్రాంతాల్లోనూ ఈ పొగకు గురయ్యే అవకాశం ఉంటుంది.అయితే గత మూడు దశాబ్దాల్లో పరోక్ష ధూమపానానికి గురయ్యే జనాభా శాతం తగ్గినప్పటికీ, మొత్తం సంఖ్య పెరగడం గమనార్హం. భారత్‌లో వయస్సు ఆధారంగా సర్దుబాటు చేసిన పరోక్ష ధూమపానానికి గురయ్యే వారి శాతం 1990లో 43.2 శాతం ఉండగా, 2023లో 30.6 శాతానికి తగ్గింది. కానీ జనాభా పెరగడంతో పొగకు గురయ్యే వారి సంఖ్య సుమారు 37.5 కోట్ల నుంచి 44.4 కోట్లకు పెరిగింది. పురుషులు, మహిళలు ఇద్దరిలోనూ పరోక్ష ధూమపానం కారణంగా మరణాలు పెరిగాయి. మహిళల్లో మరణాలు 1990లో సుమారు 1.13 లక్షల నుంచి 2023లో 1.56 లక్షలకు పెరగగా, పురుషుల్లో 1.04 లక్షల నుంచి 1.68 లక్షలకు చేరాయి.పొగాకు పొగలోని విషపూరిత రసాయనాలు గుండె, రక్తనాళాలు, ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపుతాయి. దీర్ఘకాలంగా పరోక్ష ధూమపానానికి గురికావడం వల్ల గుండె జబ్బులు, పక్షవాతం, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి సమస్యల ముప్పు పెరుగుతుంది. ఇప్పటికే గుండె లేదా ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నవారిలో శ్వాస ఇబ్బందులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది.

## పీసీవోఎస్‌ను పూర్తిగా
# మార్చడం సాధ్యమా..?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్) మహిళల్లో హార్మోన్లు, జీవక్రియ, పునరుత్పత్తి వ్యవస్థలను ప్రభావితం చేసే సమస్య. ప్రపంచవ్యాప్తంగా సుమారు పది మంది మహిళల్లో ఒకరికి ఈ సమస్య ఉన్నట్లు అంచనా. క్రమం తప్పిన నెలసరి, ముఖంపై అధిక రోమాలు, మొటిమలు, బరువు పెరగడం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ పరిస్థితి ఇన్సులిన్ నిరోధకతతోనూ సంబంధం కలిగి ఉండడంతో జీవన నాణ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. పీసీవోఎస్‌ను పూర్తిగా తిరిగి మార్చడం అరుదుగా సాధ్యమైనప్పటికీ, వైద్యుల పర్యవేక్షణలో ఆహారం,జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా లక్షణాలను నియంత్రించడం, కొంతమేర ఉపశమనం పొందడం సాధ్యమవుతుంది.



**వ్యాయామం కీలకం..**
పీసీవోఎస్ నియంత్రణలో శక్తి, వ్యాయామం ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. బరువులు ఎత్తడం వంటి శక్తి కలిగే వ్యాయామాల వల్ల కండరాలు రక్తంలోని చక్కెరను మెరుగ్గా గ్రహిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర నియంత్రణ మెరుగుపడడం, అండోత్సర్గం క్రమబద్ధం కావడం, పురుష హార్మోన్ల స్థాయిలు తగ్గడం, సంతానోత్పత్తి మెరుగుపడడం, బరువు, పొట్ట చుట్టూ పేరుకునే కొవ్వు నియంత్రణలోకి రావడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. రోజువారీ ఆహారం కూడా పీసీవోఎస్ లక్షణాలపై ప్రభావం చూపుతుంది. తినే ఆహారం రక్తంలో చక్కెర స్థాయులతోపాటు హార్మోన్ల ఉత్పత్తి, అండోత్సర్గం, బరువు నియంత్రణ, శరీరంలో వాపు వంటి అంశాలను ప్రభావితం చేస్తుంది. శారీరక శ్రమకు అనుగుణంగా తగినంత ప్రోటీన్, పీచు అధికంగా ఉండే ఆహారం, సంపూర్ణ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. అదే సమయంలో చక్కెర కలిగిన పానీయాలు, అత్యధికంగా శుద్ధి చేసిన ఆహారాలు, శుద్ధి చేసిన కార్బొహైడ్రేట్లను పరిమితం చేయడం మంచిది.డిక్షనరీలు శోధించండివైద్యుల మార్గదర్శకత్వంలో ఆహారం, వ్యాయామం, జీవనశైలిలో మార్పులను పాటిస్తే నెలసరి మరింత క్రమబద్ధం కావడం, అండోత్సర్గం మెరుగు పడడం, పురుష హార్మోన్ల స్థాయిలు తగ్గడం, సంతానోత్పత్తి మెరుగుపడడం, శక్తి స్థాయిలు పెరగడం, బరువు నియంత్రణ సులభం కావడం వంటి మార్పులు కనిపిస్తాయి. అయితే ప్రతి మహిళలో ఫలితాలు ఒకే విధంగా ఉండవు. సమస్య తీవ్రత, శరీర పరిస్థితి వంటి అంశాలను బట్టి మార్పులు కనిపించే సమయం కూడా భిన్నంగా ఉంటుంది.సాధారణంగా రెండు నుంచి ఆరు వారాల్లో రక్తంలో చక్కెర నియంత్రణ, శక్తి స్థాయిల్లో మార్పులు కనిపిస్తాయి. ఎనిమిది నుంచి పన్నెండు వారాల్లో బరువు, శరీర నిర్మాణంతోపాటు హార్మోన్లలో, నెలసరి క్రమంలో మార్పులు వస్తాయి. మూడు నుంచి ఆరు నెలల్లో సంతానోత్పత్తి, చర్మ సమస్యలు, ఇన్సులిన్ నిరోధకత, బరువు నియంత్రణ వంటి అంశాల్లో మెరుగుదల కనిపించే అవకాశం ఉంటుంది. శక్తి వ్యాయామం ప్రారంభించేవారు తమ శారీరక సామర్థ్యం, అలసట స్థాయికి అనుగుణంగా సులభమైన వ్యాయామాలతో మొదలుపెట్టాలి. వారానికి చేసే వ్యాయామం తీవ్రతను అవసరాన్ని బట్టి మార్చుకోవాలి. శక్తి వ్యాయామంతోపాటు నడక లేదా ఇతర శారీరక కదలికలను కలపడం, తగిన విశ్రాంతి, నిద్రకు ప్రాధాన్యం ఇవ్వడం కూడా అవసరం. పీసీవోఎస్ పూర్తిగా తగ్గిపోవడం అరుదైనా, సరైన వైద్య మార్గదర్శకత్వంతో లక్షణాలను దీర్ఘకాలం నియంత్రించుకోవడం సాధ్యమన్నారు.